# ప్రజాక్షేత్రం

PRAJA KSHETRAM

ప్రతీ క్షణం.. ప్రజల పక్షం



రిపోర్టర్లు కావలెను

ప్రజాక్షేత్రం

కాల్ : 9177920459



సంపుటి: 01 | సంచిక: 273 | హైదరాబాద్ | బుధవారం | 19-03-2025 | పేజీలు: 08


## మహా కుంభమేళా ఫుల్ సక్సెస్

ప్రపంచం మొత్తం చూసింది

భారత్ గొప్పతనం ప్రపంచానికి తెలిసింది

పార్లమెంట్ లో ప్రధాని మోదీ

కుంభమేళాలో ఐక్యత కనిపించింది



02

## ఎవరూ అడగకముందే బీసీల లెక్క తేల్చాం

- రాహుల్ గాంధీ కులగణన చేయాలని డిమాండ్ చేశారు
- బీసీలు రాహుల్ గాంధీకి అభినందనలు చెప్పాలి
- బీసీల సహకారంతో కాంగ్రెస్ సర్కార్ ఏర్పడింది
- ఇక నుంచి ఫిబ్రవరి 4 సోషల్ జస్టిస్ డే
- సీఎం రేవంత్ రెడ్డి



తెలంగాణ బ్యూరో, మార్చి 18(ప్రజాక్షేత్రం):

బీసీ నేతలు ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. బలహీన వర్గాల లెక్క తేలాలని కృషి చేసిన అందరికీ ధన్యవాదాలు.. బీసీలు తెలిపే అభినందనలు నాకు కాదు రాహుల్ గాంధీకి అందివ్వాలన్నారు. ఎవరు అడగక ముందే రాహుల్ గాంధీ

మిగతా 2వ పేజీలో

## ఉపాధి హామీ పథకాన్ని బలహీనపర్చడం బాధాకరం



02

కేంద్ర ప్రభుత్వంపై సోనియాగాంధీ ఆరోపణలు

## హైడ్రా పేరుతో వసూళ్ల దందా..

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

ఆరు గ్యారంటీలు గాలికి వదిలేశారు

మద్యం ధరల సవరణ పేరుతో కొత్త బ్రాండ్ల పేరుతో అక్రమ సంబంధాలు

హైడ్రా పేరుతో వసూళ్లు చేస్తున్న కాంగ్రెస్ నాయకులు




02

సీఆర్డీఏ అధికారులతో సీఎం సమీక్ష..

## ప్రధాని మోడీ పర్యటనపై చర్చ..

- సమావేశానికి హాజరైన మంత్రి నారాయణ, సీఆర్డీఏ అధికారులు..
- ప్రధాని నరేంద్ర మోడీ అమరావతి పర్యటనపై ప్రధానంగా చర్చ..



02

## అసెంబ్లీలో మా గొంతు నొక్కుతుండ్రు..

ప్రశ్నోత్తరాలపై సమాధానం చెప్పలేక కాంగ్రెస్ ప్రభుత్వం పారిపోతుంది

రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై హరీశ్ రావు ఫైర్

హైదరాబాద్, మార్చి 18(ప్రజాక్షేత్రం):

శాసనసభలో ప్రశ్నోత్తరాలపై సమాధానం చెప్పలేక కాంగ్రెస్ ప్రభుత్వం పారిపోతుందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ధ్వజమెత్తారు. అందుకే ఈరోజు కీలకమైన ప్రశ్నోత్తరాలు ఉన్నాయని సమాధానం చెప్పలేక రద్దు చేసుకుంది. దీని పైన స్పీకర్‌కు, కార్యదర్శికి అభ్యంతరం చెప్పామని హరీశ్‌రావు తెలిపారు. అసెంబ్లీ లాబీలో మీడియాతో హరీశ్‌రావు చిట్ చాట్ చేశారు. ఈ ప్రభుత్వం హెచ్‌ఎండీఏ భూములు తాకట్టు పెట్టి 20 వేల కోట్లు అప్పు తెస్తున్నారు. టీజీఐఐసీ 10 వేల కోట్లు, హెచ్‌ఎండీఏ ఆస్తులు

మిగతా 2వ పేజీలో



## బెట్టింగ్ యాప్స్ కేసులో సెలబ్రెటీలకు నోటీసులు

02

విష్ణుప్రియ, టేస్టీ తేజకు పోలీసుల నోటీసులు

ఇప్పటికే వైసీపీ అధికార ప్రతినిధి శ్యామలకు నోటీసులు

## గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లే రీజినల్ రింగ్ రోడ్ ప్రాజెక్టు ఆలస్యం

రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణానికి సంబంధించి ఇప్పటికే ఏడుసార్లు నితిన్ గడ్కరీని కలిశాము

మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి

రీజినల్ రింగ్ రోడ్ ప్రాజెక్ట్ పై కీలక విషయాలు

02



## కాంగ్రెస్ పార్టీ వల్లనే బీసీలకు అన్యాయం జరిగింది

బీసీల విషయంలో కాంగ్రెస్ పార్టీ ద్వంద్వ వైఖరి ప్రదర్శిస్తుంది..

42 శాతం రిజర్వేషన్లు ఏ ప్రాతిపదికన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిందో సమాధానం చెప్పాలి..

02



# హైడ్రా పేరుతో వసూళ్ల దందా..

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- ఆరు గ్యారంటీలు గాలికి వదిలేశారు
- మద్యం ధరల సవరణ పేరుతో కొత్త బ్రాండ్ల పేరుతో అక్రమ సంబంధాలు
- హైడ్రా పేరుతో వసూళ్లు చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



**తెలంగాణ బ్యూరో, మార్చి 18(ప్రజాక్షేత్రం):**

రేవంత్ రెడ్డి సర్కార్‌పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజమెత్తారు. హైడ్రా పేరుతో వసూళ్ల దందా.. మూసీ పేరుతో పేదల ఇండ్లపై పగబట్టిందని అన్నారు. ఫార్మాసిటీ పేరుతో భూముల చెర.. ఫోర్త్ సిటీ పేరుతో సీఎం కుటుంబ రియల్ వ్యాపారం చేస్తుందని ఆరోపించారు. ట్రిపుల్ ఆర్ పేరుతో పేదల భూముల ఆక్రమించుకుంటుందన్నారు. పేదలపై ప్రతాపం చూపిస్తూ.. పెద్దలతో ఒప్పందాలు కుదుర్చుకుంటుందన్నారు. నాడు మద్యం వద్దని చెప్పిన రేవంత్ రెడ్డి.. నేడు మద్యం ముద్దు అంటున్నారని పేర్కొన్నారు. ధరల సవరణ పేరుతో, కొత్త బ్రాండ్ల పేరుతో అక్రమ ఒప్పందాలు చేసుకుంటున్నారని కేటీఆర్ పేర్కొన్నారు.

ఆరు గ్యారంటీలు గాలికి వదిలేసి.. వాటిపై ప్రశ్నించిన వారిని జైలుకు పంపిస్తున్నారని తెలిపారు. రైతుభరోసా రాదు.. రుణమాఫీ కాదు.. పంటలు కొనుగోలు చేయరు.. రూ.500 క్వింటాలు ధాన్యానికి బోనస్ బోగస్ అయింది.. తులం బంగారం ఇయ్యరు.. ఉద్యోగాలు వేయరు.. ఉద్యోగులకు పీఆర్సీ రాదు, డీఏలు ఇవ్వరు అని కేటీఆర్ మండిపడ్డారు.

సత్యం వధ.. ధర్మం చెర బట్టిందన్నారు. పదేళ్ల కేసీఆర్ పాలనలో దేశానికే దిక్సూచిగా ఎదిగిన తెలంగాణను.. 15 నెలల కాంగ్రెస్ పాలనలో అధం పాతాళానికి తీసుకెళ్లారు. ఆర్థికశక్తిగా ఎదిగిన తెలంగాణను ఆగం చేసి బీద అరుపులు అరుస్తున్నారు. ఇది పాలన కాదు పీడన.. ఇది సర్కారు కాదు సర్కస్ కంపెనీ అని రేవంత్ రెడ్డి సర్కార్‌పై కేటీఆర్ తీవ్ర విమర్శలు గుప్పించారు.

# కాంగ్రెస్ పార్టీ వల్లనే బీసీలకు అన్యాయం జరిగింది

- బీసీల విషయంలో కాంగ్రెస్ పార్టీ ద్వంద్వ వైఖరి ప్రదర్శిస్తుంది..
- 42 శాతం రిజర్వేషన్లు ఏ ప్రాతిపదికన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిందో సమాధానం చెప్పాలి..
- కాంగ్రెస్ పార్టీ వల్లనే బీసీలకు ఈ దేశంలో అన్యాయం జరిగింది: ఎమ్మెల్సీ కవిత

**తెలంగాణ బ్యూరో, మార్చి 18(ప్రజాక్షేత్రం):**

బీసీ రిజర్వేషన్ల బిల్లుపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత స్పందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బీసీల విషయంలో కాంగ్రెస్ పార్టీ ద్వంద్వ వైఖరిని ఎండగట్టారు. కాంగ్రెస్ పార్టీ వల్లనే బీసీలకు ఈ దేశంలో అన్యాయం జరిగిందని మండిపడ్డారు. కాలేల్కర్ కమిటీ నివేదికను పక్కన పడేసిందే కాంగ్రెస్, మొదటి ప్రధానమంత్రి జవహర్లాల్ నెహ్రూ.. బీపీ మండల్ కమిషన్ నివేదికను ఇందిరా గాంధీ 10 ఏళ్ల పాటు అమలు చేయలేదు అని ఆరోపించింది. ఇక విపి సింగ్ ప్రభుత్వం వచ్చిన తర్వాత 1990లో అమలు చేశారు.. అప్పటి వరకు కాంగ్రెస్ ప్రభుత్వాలు ఎప్పుడు బీసీల గురించి ఆలోచన చేయలేదు అని పేర్కొన్నారు. పార్లమెంటులో రాజీవ్ గాంధీ బీసీలకు వ్యతిరేకంగా ప్రసంగం చేశారు. బీసీలకు రిజర్వేషన్లు ఇస్తే దేశం విచ్ఛిన్నం అవుతుందని వాదించారు.. రూ. 4300 కోట్లతో 2011లో అప్పటి యూపీఏ ప్రభుత్వం సర్వే చేయించింది.. కానీ, ఆ నివేదికను ఇప్పటి వరకు బయట పెట్టలేదు అని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత చెప్పుకొచ్చింది.

ఇక, ఆ నివేదిక గురించి రాహుల్ గాంధీ, సోనియా గాంధీ ఎందుకు మాట్లాడలేదు? అని ఎమ్మెల్సీ కవిత ప్రశ్నించారు. బీసీ వర్గీకరణ కోసం మోడీ ప్రభుత్వం వేసిన జస్టిస్ రోహిణి కమిషన్ నివేదికను కేంద్ర ప్రభుత్వం ఎందుకు బయట పెట్టడం లేదు?.. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని కామారెడ్డి డిక్లరేషన్‌లో కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది.. అసలు ఈ 42 శాతం అన్న లెక్కకు కాంగ్రెస్ పార్టీ ఏ ప్రాతిపదికన వచ్చిందో సమాధానం చెప్పాలని డిమాండ్ చేసింది. ఏ కారణం చేత 42 శాతమని నిర్ణయానికి వచ్చారో చెప్పాలన్నారు. అధికారంలోకి వచ్చిన తొమ్మిది నెలల పాటు కాలయాపన చేసిందన్నారు. ఇక, డెడికేటెడ్ కమిషన్ నివేదికను ప్రభుత్వం ఎందుకు బహిర్గతం చేయడం లేదు? అని అడిగారు. కులాల వారీగా, గ్రామాల వారిగా బీసీ జనాభాను ప్రభుత్వం ఎందుకు ప్రకటించడం లేదు? అని కల్వకుంట్ల కవిత క్వశ్చన్ చేశారు.

కాగా, బీసీ లెక్కలు తప్పు చెప్పడం వల్ల భవిష్యత్తు తరాలకు ఇబ్బంది అవుతుంది అని ఎమ్మెల్సీ కవిత పేర్కొన్నారు. బిల్లులో కేటగిరీ వారీగా రిజర్వేషన్లను ప్రభుత్వం ఎందుకు పెట్టలేదు?.. ఏ గ్రూపుకు ఎంత రిజర్వేషన్లు కేటాయిస్తారన్న వివరాలు లేవు.. న్యాయపరమైన చిక్కుల్లో ఈ చట్టాలు ఇరుక్కోవద్దన్నది తమ అభిమతం.. చిన్న చిన్న విషయాల మీద ఎవరైనా కోర్టుకు వెళ్తే చట్టాలను కొట్టివేసే ప్రమాదం ఉంది.. బీసీ సబ్ ప్లాన్ ను ప్రభుత్వ రూపొందించాలి.. బీసీలకు ఏటా రూ. 20 వేల కోట్ల మేర బడ్జెట్ కేటాయిస్తామని హామీ ఇచ్చి.. గత ఏడాది కేవలం 9200 కోట్లను మాత్రమే కేటాయించిన ప్రభుత్వం అని మండిపడింది. ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్లు కల్పించినప్పుడే బీసీలకు కూడా రిజర్వేషన్లు కల్పిస్తే అభివృద్ధిలో దేశం అమెరికాను దాటిపోయేది.. మనంతల మనమే 50 శాతం జనాభాను అవకాశాలకు ఇన్ని సంవత్సరాల పాటు దూరం పెట్టడం బాధాకరం అని కవిత చెప్పుకొచ్చింది...

అయితే, బీసీ, ఎస్సీ, ఎస్టీ మహిళలకు అవకాశాలు దక్కితేనే సంపూర్ణ స్వరాజ్యం సాధ్యమవుతుందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత చెప్పుకొచ్చింది. ఎంతోమంది పోరాట వీరులు, త్యాగధనులు ఉన్నటువంటి బీసీ వర్గాలకు అందాల్సిన అవకాశాలు ఇంకా అందలేదు.. ఉద్యోగ అవకాశాల్లో జాతీయస్థాయిలో 27 శాతం రిజర్వేషన్లు ఉన్నప్పటికీ ఇప్పటికీ కూడా 23శాతం ఎప్పుడు భర్తీ కాలేదు.. యూపీఎస్సీలో 27 శాతం బీసీలకు రిజర్వేషన్లు ఉన్నా కూడా ఎప్పుడూ 8 శాతం అవకాశాలు కూడా దక్కలేదు.. బీసీ వర్గాలు ఆర్థిక అసమానతలను ఎదుర్కొంటున్నారు.. దేశంలో 50% జనాభా ఉన్న బీసీల వద్ద కేవలం 15% మాత్రమే సంపద ఉంది.. ఈ అసమానతలను సరి చేయాల్సిన అవసరం ఉంది.. భిన్న వృత్తుల సమూహారమైన బీసీ వర్గాలకు ప్రభుత్వాలు అండగా నిలవాలి.. కుల వృత్తుల వారు సంప్రదాయ ఆదాయ వనరులను కోల్పోయారు.. అయినప్పటికీ కూడా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలకు ఆర్థిక సాధికారత కల్పించడానికి కృషి చేయకపోవడం బాధాకరం అని ఆమె ఆవేదన వ్యక్తం చేసింది. బీసీలకు, మహిళలకు రాజ్యాంగ రక్షణ లేకపోవడం వల్ల విస్మరణకు గురవుతున్నారని కల్వకుంట్ల కవిత వెల్లడించింది.



# గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లే రీజినల్ రింగ్ రోడ్ ప్రాజెక్టు ఆలస్యం

- మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి రీజనల్ రింగ్ రోడ్ ప్రాజెక్ట్‌పై కీలక విషయాలు
- రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణానికి సంబంధించి ఇప్పటికీ ఏడుసార్లు నితిన్ గడ్కరీని కలిశాము



**తెలంగాణ బ్యూరో, మార్చి 18(ప్రజాక్షేత్రం):**


తెలంగాణ శాసన మండలిలో మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి రీజనల్ రింగ్ రోడ్ ప్రాజెక్ట్ పై కీలక విషయాలు వెల్లడించారు. రీజినల్ రింగ్ రోడ్డు నార్త్ పార్ట్ కి 2016లో కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపిందని అన్నారు. 2017లో కేంద్ర ప్రభుత్వం గెజిట్ విడుదల చేసింది. అయితే గత ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవరించడం వల్ల రీజినల్ రింగ్ రోడ్ ప్రాజెక్టు వెనుకబడుపోయిందని తెలిపారు. మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత RRR ను పట్టాలెక్కించామని అన్నారు. ఇప్పటికే రీజినల్ రింగ్ ఉత్తరాభాగానికి సంబంధించి 7,100 కోట్ల రూపాయలతో టెండర్లు పిలవడం జరిగిందని తెలిపారు. దక్షిణ భాగానికి సంబంధించి నితిన్ గడ్కరితో సమావేశమై రిక్వెస్ట్ చేయడం జరిగింది. నితిన్ గడ్కరి.. దక్షిణ భాగానికి సంబంధించి డిపిఆర్ సిద్ధం చేయాలని చెప్పారు. ఇప్పటికే డిపిఆర్ తయారు చేసేందుకు ఏజెన్సీని ఎంపిక చేయడం జరిగింది. ఔటర్ రింగ్ రోడ్డుపై ఇప్పటికే ఒక లక్ష కార్ యూనిట్ గా ఉంది. రాబోయే రోజుల్లో మరింత ట్రాఫిక్ పెరిగి జాతీయ రహదారుల పైన ట్రాఫిక్ అంతా నగరంలోకి వచ్చే అవకాశం ఉంది. ఈ ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం రీజినల్ రింగ్ రోడ్డు నిర్మించడమేనని అన్నారు. వచ్చే మూడు నెలల్లో దక్షిణ భాగానికి సంబంధించి డిపిఆర్ సిద్ధం చేసి కేంద్ర ప్రభుత్వానికి సమర్పిస్తామని గడ్కరికి తెలియజేసామని చెప్పారు.

# ఎవరూ అడగకముందే బీసీల లెక్క తేల్చాం

**మొదటిపేజి తరువాయి**

కులగణన డిమాండ్ చేశారు.. ఆయన చెప్పినట్లుగానే కులగణన చేశామన్నారు. దాంతో పాటు అధికారంలోకి వస్తే.. రిజర్వేషన్లు పెంచుతామని మాట ఇచ్చారు.. ఇప్పుడు చేశామని పేర్కొన్నారు. ఇక, 2021లో జరగాల్సిన జనాభా లెక్కలు కూడా చేయలేదు కేంద్రం.. చట్టబద్ధత లేని లెక్కలతో రిజర్వేషన్ పెంచలేమని సుప్రీం కోర్టు చెప్పింది.. అందుకే బీసీలు ఎంత మంది ఉన్నారో తేల్చే పని మనం చేశామని వెల్లడించారు. ఇప్పుడు ఎవరి గురించి మాట్లాడాల్సిన అవసరం లేదు.. బీసీల సహకారంతో ప్రభుత్వం వచ్చింది.. మీ సహకారం.. మేము ఏడాదిలోనే అమలు చేశామని రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు.

ఇక, ఫిబ్రవరి 4వ తేదీన సోషల్ జస్టిస్ డేగా ప్రకటించుకున్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. సబ్ కమిటీకి ఉత్తమ్ కుమార్ రెడ్డినీ వేశాం.. ఎట్లా న్యాయం చేస్తారని కొందరు అనుమానం వ్యక్తం చేశారు. ఉత్తమ్ కుమార్ సీనియర్ నేత.. అధికారులకు చెప్పి చేయించే వ్యక్తి.. అధికారులు ఎట్లా ఉంటారో తెలుసు కదా.. ఎటు అంటే అటు బెండ్ చేస్తారు.. అందుకే చట్టం తెలిసిన వ్యక్తి కాబట్టి.. అందుకే ఉత్తమ్ అన్నని కమిటీ చైర్మన్ చేశామన్నారు. డెడికేషన్ కమిటి వేయాలని హైకోర్టు ఆదేశాలు ఇచ్చింది.. ఇది పెద్ద సమస్య కాదు.. దీన్ని కొట్టేయిద్దమన్నారు అధికారులు.. కానీ, డెడికేషన్ కమిషన్ వేయండి అని కమిట్మెంట్ ఉన్న వ్యక్తిని నియమించాం.. రెండో విడత అవకాశం ఇచ్చినా.. కొందరు దుర్బుద్ధితో నమోదు చేసుకోలేదు.. మేము చేసే పాలసీ, ఎక్కడ టెస్ట్ పెట్టినా నిలబడాలి అనేదే మా ఆలోచన.. రాజకీయ పార్టీలు అనుమానం వ్యక్తం చేస్తాయి.. సహజమే.. వాటిని తప్పు పట్టలేమన్నారు. దేశంలో ఎక్కడ ఇలాంటి సర్వే చేయాలన్న తెలంగాణకి వచ్చి అధ్యాయనం చేసేలా ఉండాలనేది మా ఆలోచన అని రేవంత్ రెడ్డి తెలిపారు.



# అసెంబ్లీలో మా గొంతు నొక్కుతుండ్రు..

**మొదటిపేజి తరువాయి**

కుదబెట్టి 20 వేల కోట్లు, హెచ్ఎండబ్ల్యూఎస్ 10 వేల కోట్లు, జీహెచ్ఎంసీ ఆస్తులను తాకట్టు పెట్టి 10 వేల కోట్లు అప్పులు తెచ్చేందుకు సిద్ధమైంది. మొత్తం 50 వేల కోట్లను అప్పు చేస్తుంది. మా ప్రశ్నలపై సమాధానం చెప్పలేక మా గొంతు నొక్కే ప్రయత్నం చేస్తుంది. సభ్యుల హక్కులను స్పీకర్ కాపాడాలి. జీవోలను వెబ్‌సైట్‌లో పెట్టడం లేదు అని హరీశ్‌రావు తెలిపారు.

ఆంధ్ర జలదోపిడి కారణంగా మహబూబ్ నగర్, నల్లగొండలో పంటలు ఎండిపోతున్నాయి. రైతు భరోసా వానకాలం వేశారా లేదా అని ప్రశ్న వేస్తే దానిని రద్దు చేశారు. కొనుగోలు కేంద్రాలు సకాలంలో ఏర్పాటు చేయకపోవడం వల్ల తక్కువ ధరకు రైతులు పంటలు అమ్ముకొని నష్టపోయారు. మా హయంలో 70 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశాం. ప్రస్తుత ప్రభుత్వం కేవలం 52 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం మాత్రమే కొనుగోలు చేసింది. మేము 54 లక్షల మెట్రిక్ టన్నుల సన్న వరి ధాన్యం కూడా కొనుగోలు చేస్తాం అన్నారు. కొన్నది 24 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే. ధాన్యం కొనుగోళ్లలో ఈ ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందింది అని హరీశ్‌రావు తీవ్రస్థాయిలో మండిపడ్డారు.

యాసంగి రైతు భరోసా ఇంతవరకు ఇవ్వలేదు. వరంగల్ జిల్లాలో దేవాదుల కింద పంటలు ఎండిపోతున్నాయి. మల్లన్న సాగర్, దుబ్బాకలో పంటలు ఎండిపోతున్నాయి. వీటి పైన మేము ప్రశ్నలు వేస్తే ఈరోజు ప్రశ్నోత్తరాలు రద్దు చేశారు. రైతు రుణమాఫీ కోసం రైతులు ఎదురుచూస్తున్నారు. రుణమాఫీ పూర్తయిందని ముఖ్యమంత్రి, మంత్రులు పదే పదే చెబుతున్నారు, కానీ ఇంకా 50 శాతం మంది రైతులకు రుణమాఫీ కాలేదు. నిజామాబాద్ జిల్లాలో రుణమాఫీ పరిస్థితి మరింత దారుణంగా ఉంది. నా నియోజకవర్గంలో రైతు భరోసా క్రింద రైతులకు 39 కోట్లు మాత్రమే వేశారు. ఇంకా 37 కోట్లు రావాల్సింది.



కాంగ్రెస్ ప్రశ్నలకు సమాధానం ఇవ్వలేక హడావిడిగా ప్రశ్నోత్తరాలను ఎత్తివేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం సమాధానాలు ఇవ్వడానికి భయపడుతుంది. సభ్యులకు తెలియకుండా ప్రశ్నోత్తరాల్లో ప్రశ్నలు మారుతున్నాయని హరీశ్‌రావు తెలిపారు.

నిన్న రెండు ముఖ్యమైన ప్రశ్నలు ఉండేవి. హెచ్ఎండీఏ భూములు తాకట్టు పెట్టి అప్పు తెచ్చిన విషయం. జీహెచ్ఎంసీ, హెచ్ఎండబ్ల్యూఎస్ నుంచీ అప్పులు తెచ్చిన విషయం. ఇవి ప్రభుత్వానికి ఇబ్బందికరంగా మారుతాయని ఈరోజు ప్రశ్నోత్తరాలను రద్దు చేశారు. ఎంఐఎం వారి ప్రశ్న కూడా ఒకటి ఉండేది. మా మూడవ ప్రశ్న "యాసంగి పంటలు ఎండిపోతున్నాయి" అనే అంశంపై మా కేటీఆర్ ప్రశ్న ఉండేది. శాసన సభ వ్యవహారల మంత్రిని అడుగుతున్నా, ప్రశ్నోత్తరాలను ఎందుకు రద్దు చేశారు? ప్రభుత్వం మా ప్రశ్నలకు సమాధానం చెప్పలేక హడావిడిగా ప్రశ్నోత్తరాలను రద్దు చేసింది. స్పీకర్‌తో నిన్ననే ఫోన్‌లో మాట్లాడాను. హడావుడిగా చేసి క్వశ్చన్ అవర్ లేకుండా చేశారు. ప్రశ్నలకు సమాధానం చెప్పలేక ఇలా రద్దు చేయడం ఏంటి? క్వశ్చన్ అవర్ మ్యాండేటరీ. జీరో అవర్ పెట్టకపోయినా, కనీసం క్వశ్చన్ అవర్ పెట్టాల్సిందే అని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

# ఉపాధి హామీ పథకాన్ని బలహీనపర్చడం బాధాకరం

**కేంద్ర ప్రభుత్వంపై సోనియాగాంధీ ఆరోపణలు**

**నేషనల్ బ్యూరో, మార్చి 18(ప్రజాక్షేత్రం):**

ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం బలహీనపరచడం బాధాకరం అని కాంగ్రెస్ అగ్ర నాయకురాలు, ఎంపీ సోనియా గాంధీ ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంపై రాజ్యసభలో సోనియా మాట్లాడారు. ప్రస్తుత బీజేపీ ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని క్రమపద్ధతిలో బలహీనపరచడం చాలా ఆందోళనకరం అని తెలిపారు. బడ్జెట్ కేటాయింపుల్లో రూ. 86,000 కోట్లు స్తబ్దుగా ఉన్నాయని పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ పథకం బహుళ సవాళ్లను ఎదుర్కొంటోందని చెప్పారు. వేతన చెల్లింపుల్లో నిరంతరం జాప్యాలు జరుగుతున్నాయని ఆరోపించారు. అలాగే ప్రస్తుతం చెల్లిస్తున్న నగదు కూడా సరిపోదని.. దాన్ని రూ.400 కనీస వేతనంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా కార్మికులకు సకాలంలో వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. సకాలంలో వేతనం ఇవ్వకపోతే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడతారని సభ దృష్టికి సోనియా తీసుకొచ్చారు. ఇక పథకాన్ని మరింత విస్తరించడానికి తగినంతగా బడ్జెట్‌లో కేటాయింపులు చేయాలని కేంద్రాన్ని సోనియా కోరారు.



# ఎస్సీ వర్గీకరణ బిల్లుకు తెలంగాణ శాసనసభ ఆమోదం

**తెలంగాణ బ్యూరో, మార్చి 18(ప్రజాక్షేత్రం):**

ఎస్సీ వర్గీకరణ బిల్లుకు తెలంగాణ శాసనసభ ఆమోదం తెలిపింది. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి దళితులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. పార్టీలో, ప్రభుత్వంలో ఎస్సీలకు కాంగ్రెస్ పార్టీ ఎన్నో అవకాశాలు ఇచ్చిందన్నారు. ఎస్సీ వర్గీకరణ బిల్లుపై చర్చ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు.

"బాబూ జగ్జీవన్‌రామ్‌కు కేంద్రంలో వివిధ శాఖల బాధ్యతలు అప్పగించి గౌరవించింది. దేశంలోనే తొలిసారిగా ఎస్సీ వ్యక్తి దామోదరం సంజీవయ్యను సీఎంగా చేసింది కాంగ్రెస్ పార్టీ. ఉమ్మడి రాష్ట్రంలోనూ ఎస్సీ వర్గీకరణ కోసం పోరాటం జరిగింది. దశాబ్దాలుగా సాగిన పోరాటంలో ఎంతో మంది ప్రాణాలు అర్పించారు. 2004లో ఉషా మెహ్రా కమిటీ వేసి సమస్య పరిష్కరించడానికి కాంగ్రెస్ ప్రయత్నించింది. ఇన్నాళ్లకు నేను సీఎంగా ఉండగానే సమస్య పరిష్కారం కావటం సంతోషకరం.

సుప్రీంకోర్టు తీర్పు వచ్చిన గంటలోపే ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా నిర్ణయం ప్రకటించాం. వెంటనే ఉత్తమ్ నేతృత్వంలో మంత్రివర్గ ఉపసంఘం నియమించాం. మంత్రివర్గ ఉపసంఘం సూచన మేరకు షమీమ్ అక్తర్ కమిషన్ నియమించాం. కమిషన్.. ప్రజల నుంచి 8,681 ప్రతిపాదనలు స్వీకరించింది. కమిషన్ నివేదికను ఏ మాత్రం మార్చకుండా ఆమోదించాం. 59 ఎస్సీ ఉప కులాలను 3 గ్రూపులుగా కమిషన్ విభజించింది. 59 కులాలు ఇప్పటివరకు పొందిన ప్రయోజనాల ఆధారంగా కమిషన్ సిఫార్సులు చేసింది" అని సీఎం వివరించారు. ఎస్సీ వర్గీకరణ బిల్లును ఏకగ్రీవంగా ఆమోదించిన సభ్యులకు సీఎం కృతజ్ఞతలు తెలిపారు.

# మహా కుంభమేళా ఫుల్ సక్సెస్

- ప్రపంచం మొత్తం చూసింది
- భారత్ గొప్పతనం ప్రపంచానికి తెలిసింది
- పార్లమెంట్ లో ప్రధాని మోదీ
- కుంభమేళాలో ఐక్యత కనిపించింది

**నేషనల్ బ్యూరో, మార్చి 18(ప్రజాక్షేత్రం):**

భారత్ శక్తి సామర్థ్యాలు మహా కుంభ మేళా ద్వారా ప్రపంచం మొత్తం చూసిందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. మహాకుంభమేళా విజయం అందరూ కలసికట్టుగా చేసిన కృషికి నిదర్శనమని ప్రధాని మోదీ అన్నారు. ఈ విజయంపై దేశ ప్రజలందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో భాగంగా మంగళవారం లోక్‌సభలో ప్రధాని ప్రసంగించారు. ఎర్రకోట నుండి సబ్‌కా సాథ్.. సబ్‌కా వికాస్ ప్రాముఖ్యతను నేను ప్రధానంగా ప్రస్తావించాను. గతేడాది శ్రీరాముడి విగ్రహ ప్రాణప్రతిష్ఠ సందర్భంగా దేశం మొత్తం ఎలా పులకించిపోయిందో చూశాం. కుంభమేళాలోను అలాంటి ఐక్యతే కనిపించింది. ప్రపంచం మొత్తం భారతదేశ శక్తిసామర్థ్యాలను ఈ రూపంలో చూసింది. మన బలాన్ని అవమానించే వారికి ఈ కార్యక్రమం తగిన సమాధానం ఇచ్చింది. ఇక భారత సంప్రదాయాలను కొత్తతరం గౌరవంతో స్వీకరిస్తోంది" అని మోదీ మాట్లాడారు. ఈ ప్రసంగంపై ప్రశ్నలు వేయడానికి అనుమతి లభించకపోవడంతో విపక్షాలు తీవ్ర నిరసన వ్యక్తంచేశాయి. దాంతో సభ వాయిదా పడింది.

ఇదిలాఉంటే.. ప్రతీ 12 ఏళ్లకు ఓసారి నిర్వహించే ఈ మహా కుంభమేళా జనవరి 13న మొదలుకాగా.. ఫిబ్రవరి 26 వరకు కొనసాగింది. కోట్లాదిమంది ఉత్తర్‌ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లోని త్రివేణి సంగమం వద్ద పుణ్యస్నానాలు ఆచరించారు. కుంభమేళా ముగిసిన తర్వాత మోదీ ఓ పోస్టు పెట్టిన సంగతి తెలిసిందే. దేశంలో సరికొత్త ఆధ్యాత్మిక చైతన్యం వెల్లివిరిసిందని, ఇదే స్ఫూర్తితో, ఇదే ఆత్మవిశ్వాసంతో వికసిత భారత్ దిశగా అడుగులు వేయడానికి పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. ఆధ్యాత్మిక వేడుకలో ఏమైనా పొరపాట్లు జరిగితే క్షమించాలని గంగ, యమున, సరస్వతి నదీమ తల్లులతోపాటు ప్రజల్ని కోరారు. తన దృష్టిలో ప్రజలూ దేవుడి ప్రతిరూపాలేనని పేర్కొన్నారు. "ఇంత పెద్ద కార్యక్రమాన్ని నిర్వహించడం అంత సులువు కాదు. అమెరికా జనాభా కంటే రెండింతల మంది భక్తులు ఈ వేడుకలో పాల్గొన్నారు. అంచనాలను మించి ప్రజలు తరలివచ్చారు. ఐక్యతతో ఈ మహాయజ్ఞం దిగ్విజయంగా ముగిసింది" అని అప్పుడు తన బ్లాగ్‌లో రాసుకొచ్చారు. నదిలో స్నానమాచరించిన తర్వాత వారి ముఖాల్లో కనిపించిన సంతోషం, సంతృప్తి నేనెప్పటికీ మర్చిపోలేనన్నారు.




# సీఆర్డీఏ అధికారులతో సీఎం సమీక్ష.. ప్రధాని మోడీ పర్యటనపై చర్చ..

- సమావేశానికి హాజరైన మంత్రి నారాయణ, సీఆర్డీఏ అధికారులు..
- ప్రధాని నరేంద్ర మోడీ అమరావతి పర్యటనపై ప్రధానంగా చర్చ..

**ఏపీ బ్యూరో, మార్చి 18(ప్రజాక్షేత్రం):**

ఆంధ్రప్రదేశ్‌లోని కూటమి ప్రభుత్వం రాజధాని అమరావతి పునఃనిర్మాణంపై ఫోకస్ పెట్టింది.. ఇప్పటికే పలు రకాల పనులకు సీఆర్డీఏ అనుమతి ఇవ్వడం.. దానికి కేబినెట్ సమావేశ కూడా గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం జరిగిపోయాయి.. అయితే, ఇవాళ సీఆర్డీఏ అధికారులతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించారు.. ఈ సమావేశానికి మంత్రి నారాయణతో పాటు సీఆర్డీఏ అధికారులు హాజరయ్యారు.. ప్రధాని నరేంద్ర మోడీ అమరావతి పర్యటనపై ప్రధానంగా ఈ భేటీలో చర్చించారు.. అమరావతి పనుల పునః ప్రారంభానికి ప్రధాని మోడీని ఆహ్వానించేందుకు ఢిల్లీ వెళ్తున్నారు సీఎం చంద్రబాబు. ఈ నేపథ్యంలో ప్రధాని మోడీ పర్యటన.. రాజధాని పనుల పునఃప్రారంభానికి సంబంధించిన స్థలం ఎంపిక, ముహూర్తం, ఇతర ఏర్పాట్లపై అధికారులతో సీఎం ప్రిలిమినరీ సమావేశం నిర్వహించారు..




ఈ సమావేశంలో రాజధాని పనుల పునఃప్రారంభానికి సంబంధించిన ముహూర్తం ఖరారు చేయడంతో పాటు.. రాజధాని శంఖుస్థాపన అనే అంశం కాకుండా నిర్మాణ పనులు ప్రారంభం అని చెప్పే ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్టుగా తెలుస్తోంది.. రాజధాని పనుల రీ లాంచ్ కు సంబంధించి ప్రధాని నరేంద్ర మోడీ ముందు ఉంచే ప్రతిపాదనలపై కూడా ఈ సమీక్ష సమావేశంలో చర్చకు వచ్చినట్టుగా తెలుస్తోంది..

# బెట్టింగ్ యాప్స్ కేసులో సెలబ్రెటీలకు నోటీసులు

- విష్ణుప్రియ, టేస్టీ తేజకు పోలీసుల నోటీసులు
- ఇప్పటికే వైసీపీ అధికార ప్రతినిధి శ్యామలకు నోటీసులు

**తెలంగాణ బ్యూరో, మార్చి 18(ప్రజాక్షేత్రం):**

బెట్టింగ్ యాప్స్ కేసులో పంజాగుట్ట పోలీసులు ఇప్పటికే 11 మందిపై కేసు నమోదు చేశారు. బెట్టింగ్ యాప్స్‌ను ప్రమోట్ చేసిన మరింత మందిపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలుస్తోంది. ఇవాళ సాయంత్రం 4 గంటలకు విచారణకు హాజరుకావాలని విష్ణుప్రియ, టేస్టీ తేజకు పోలీసులు నోటీసులు జారీ చేశారు. విచారణ నిమిత్తం వారిద్దరూ పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌కు వచ్చే అవకాశం ఉంది. ఈ కేసులో మరికొందరికి నోటీసులు ఇచ్చే అవకాశం ఉంది. వైసీపీ అధికార ప్రతినిధి శ్యామల సహా పలువురిపై సోమవారం కేసు నమోదైన విషయం తెలిసిందే.



## ఎట్టకేలకు సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య



**హైదరాబాద్ మార్చి 18(ప్రజాక్షేత్రం):**

అసెంబ్లీ ప్రాంగణంలో సీఎంను కలిసిన గుమ్మడి నర్సయ్య మాజీ ఎమ్మెల్యేని ఆప్యాయంగా పలకరించిన సీఎం సీఎంను కలిసేందుకు అవకాశమివ్వడం లేదంటూ ఇటీవల నర్సయ్య ఆవేదన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఇల్లందు మాజీ ఎమ్మెల్యే, సీపీఐ(ఎంఎల్) నేత గుమ్మడి నర్సయ్య కలిశారు. మంగళవారం అసెంబ్లీ ప్రాంగణంలో ఆయన ముఖ్యమంత్రిని కలిశారు. రేవంత్ రెడ్డికి గుమ్మడి నర్సయ్య ఒక లేఖను అందజేశారు. మాజీ ఎమ్మెల్యేను రేవంత్ రెడ్డి ఆప్యాయంగా పలకరించారు. ముఖ్యమంత్రిని కలవడానికి అవకాశం లభించడం లేదంటూ సుమారు పదిహేను రోజుల క్రితం గుమ్మడి నర్సయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రిని కలవడానికి పలు మార్లు వెళ్లినప్పటికీ గేటు వద్దే ఆపేస్తున్నారని ఆయన వెల్లడించారు. ఈ క్రమంలో ముఖ్యమంత్రి అపాయింట్‌మెంట్ లభించడంతో ఈరోజు ఆయనను కలిశారు.

## రైతు భరోసా నిధులు వెంటనే విడుదల చేయాలి:రొండి శ్రీనివాస్.




**మాడుగులపల్లి మార్చి 18(ప్రజాక్షేత్రం):** తెలంగాణ ప్రభుత్వం రైతు భరోసా నిధులు వెంటనే విడుదల చేయాలని సీపీఎం మండల కార్యదర్శి రొండి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. సీపీఎం ప్రజా పోరుబాటలో భాగంగా మాడ్గులపల్లి మండలం తోపుచర్లలో మంగళ వారం నాడు ఇంటింటికి సర్వే నిర్వహించి వారి కుటుంబ సమస్యల అధ్యయనంతో పాటుగా స్థానిక సమస్యలను అధ్యయనం చేయడం జరుగుతుంది అన్నారు. సర్వేలో భాగంగా అనేక మంది చిన్న, సన్నకారు రైతులకు రైతు భరోసా నిధులు జమ కాకపోవడం వల్ల పెట్టుబడులకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఇప్పటివరకు రెండు సీజన్ లకు సంబంధించి రైతు భరోసా డబ్బులు పడలేదన్నారు. కనీసం ఒక కారు నిధులు కూడా పూర్తి స్థాయిలో రైతు అకౌంట్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. గ్రామంలో స్థానిక సమస్యలను పరిష్కరించాలని మరియు చాలా మందికి పెన్షన్లు రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని కోరారు. అదే విధంగా ఇంటింటికి సర్వేలో భాగంగా రైతు సంఘం వ్యవసాయ కార్మిక సంఘం మహిళా సంఘం డీవైఎఫ్ఐ ప్రజా సంఘాల సభ్యత్వాలు నమోదు చేయడం జరుగుతుంది కాబట్టి ప్రజలందరూ భాగస్వాములు కావాలని సభ్యత్వాలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు పతాని శ్రీను, నాయకులు కేసాని లక్ష్మయ్య, మునగాల నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నతమైన జీవిత లక్ష్యాన్ని సాధించుటకు పదవ తరగతి ప్రధాన మలుపు వెంకటమ్మ

**మాడుగుల పల్లి మార్చి 18(ప్రజాక్షేత్రం):** ప్రతీ స్టూడెంట్కు జీవితం లో ఉన్నత స్థాయి చేరుకోను మార్గానికి 10 వ తరగతి టర్నింగ్ పాయింట్ అని, ఉన్నత లక్ష్యాన్ని నిర్దేషించుకొని దాని సాధనకు నిరంతరం కృషి చేస్తూ పట్టుదల తో చదవాలని మాడుగుల పల్లి మండల విద్యాధికారిణి వెంకటమ్మ అన్నారు. స్థానిక మాడుగుల పల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు జరిగిన 10 వ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం లో ముఖ్య అతిధిగా పాల్గొని విద్యార్థులు ఉపాధ్యాయుల మార్గదర్శనం లో పునఃశ్చరణ కావిస్తూ, కష్టం గా కాకుండా ఇష్టం తో చదివి, తల్లిదండ్రులకు, గ్రామానికి, పాఠశాలకు మంచి పేరు తీసుకొని రావడానికి శ్రద్ధతో చదివి, పరీక్ష లో మంచి మార్కులు సాధించాలని కోరారు. ఈ ఆత్మీయ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు చింతరెడ్డి శ్రీలత , నాగేశ్వర్ రావు ఇస్మాయిల్, ఈసారపు వినోదా, అంబటి వెంకట్రాములు, శ్రీనివాస్, శోభారాణి, లక్ష్మి, జూనియర్ అసిస్టెంట్ భాగ్యవతి, సీఆర్పి యాదగిరి, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



## శంకర్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా గోవిందమ్మ గోపాల్ రెడ్డి



**శంకర్ పల్లి మార్చి 18(ప్రజాక్షేత్రం):** శంకర్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా గోవిందమ్మ గోపాల్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆమెకు పలువురు రాజకీయ ప్రముఖులు, రైతు సంఘాల నేతలు శుభాకాంక్షలు తెలిపారు. గోవిందమ్మ గోపాల్ రెడ్డి సుదీర్ఘ అనుభవం, ప్రజా సేవ పట్ల ఉన్న నిబద్ధత ఆమెను ఈ పదవికి అర్హురాలిగా నిలిపాయని నేతలు అభిప్రాయపడ్డారు. వ్యవసాయ మార్కెట్ కమిటీకి సంబంధించిన విధులు, రైతుల సమస్యలు, మార్కెట్ లో అవకాసాలను సమర్థంగా నిర్వర్తించే సామర్థ్యం గోవిందమ్మ గోపాల్ రెడ్డికి ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గోవిందమ్మ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ, "రైతుల సంక్షేమమే మా ప్రధాన లక్ష్యం. వారి పంటలకు సరైన ధర, సౌకర్యవంతమైన మార్కెట్ వ్యవస్థ అందించేందుకు కృషి చేస్తాను" అని హామీ ఇచ్చారు. రైతుల హక్కులను కాపాడేందుకు, వ్యవసాయ మార్కెట్‌ను మరింత అభివృద్ధి చేసేందుకు ఆమె చేపట్టే చర్యలు విజయవంతమవ్వాలని శంకర్ పల్లి ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.

## వడదెబ్బతో వేసవిలో అప్రమత్తంగా ఉండాలి:జిల్లా కలెక్టర్ వెంట్రీ సెల్వి




**ఏలూరు జిల్లా,మార్చి 18 (ప్రజాక్షేత్రం):** రోజు రోజుకు వేసవి ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో వడదెబ్బతో అప్రమత్తంగా ఉండాలని ఏలూరు జిల్లా కలెక్టర్ కె, వెంట్రిసెల్వి జిల్లా ప్రజలకు మంగళవారం సూచించారు. ఎండ తీవ్రత వడగాల్పులు సమయంలో జాగ్రత్తలు పాటించాలన్నారు. ఎండ తీవ్రత గురించి ఎప్పటికప్పుడు సమాచారం తెలుసుకుంటూ ఎండ తీవ్రత వల్ల అప్రమతంగా ఉంటూ నెత్తికిటోపీ లేదా రుమాలు కట్టుకొని,కాటన్ వస్త్రాలు ధరించాలని సూచించారు.

# ప్రజాక్షేత్రం పత్రిక కథనానికి స్పందన..!







### తలాపున పారుతుంది గోదారి
### నీ సేను నీ సేలక ఎడారి..!

- అడుగంటుతున్న భూగర్భ జలాలు.
- ఆందోళన చెందుతున్న రైతులు.
- పెట్టుబడి నష్టపోయామని ఆవేదన.

**పెద్దపల్లి బ్యూరో, మార్చి 17(ప్రజాక్షేత్రం):**

...గమైన అన్నారం, సుందిళ్ల బ్యారేజీల్లో చుక్కనీరు లేకపోవడంతో బోర్లు, బావులు అడుగంటుతున్నాయి. దీంతో రైతులు తిరిగి బోర్లు వేసుకోవడం, బావులను పూడిక తీయడం లాంటి పనులను చేపడుతూ ఆర్థి... లను వెంట బెట్టుకొని వచ్చిందనే విధంగా పాలన సాగుతుండటంతో రైతుల్లో అసహనం వ్యక్తం అవుతున్నది. పెద్దపల్లి జిల్లాలోని మంథని, ముత్తారం, పాలకుర్తి, అంతర్గాం, ధర్మారం మండలాల్లో... కాంగ్రెస్ ప్రభుత్వం నిలువునా ముంచుతున్నదని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బీఆర్ఎస్ పాలనలో మోటార్లతో పని లేకుండానే కాలువల్లో సాగు నీరు పారిందని, కాళేశ్వరం గేట్లు ఎత్తడం...

- నీటి విడుదల చేసిన అధికారులు.
- గలగల పారుతున్న కెనాల్ కాలువలు.
- ఆనందం వ్యక్తం చేస్తున్న రైతులు.
- "ప్రజాక్షేత్రం దినపత్రిక"కు కృతజ్ఞతలు తెలిపిన అన్నదాతలు.

**పెద్దపల్లి బ్యూరో మార్చి 18(ప్రజాక్షేత్రం):**

ప్రజాక్షేత్రం దినపత్రికలో వచ్చిన కథనానికి ఇరిగేషన్ అధికారులు స్పందించారు. మంగళవారం కెనాల్ కాల్వ ద్వారా నీటిని వదిలిపెట్టి రైతులకు అందించారు. దీంతో అన్నదాతలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల కేంద్రంతో పాటు అడవి శ్రీరాంపూర్ గ్రామాల రైతులకు సాగునీరును అందించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దొడ్డ బాలాజీ తన సొంత ఖర్చులతో జెసిబిని తెప్పించి కాలువలో పడిన చెత్తాచెదారాన్ని తొలగించారు. పొలాలు ఎండిపోయి ఆందోళనలో ఉన్న రైతులకు కాల్వ ద్వారా సాగునీరు రావడంతో ఆనందం వ్యక్తం చేశారు. నిత్యం ప్రజాక్షేత్రం లో ఉంటూ చివరి దశకు వచ్చిన పోలాలకు నీరు అందించడంలో ముఖ్యపాత్ర పోషించిన ప్రజాక్షేత్రం దినపత్రికకు రైతులు కృతజ్ఞతలు తెలిపారు.


## క్షతగాత్రులను పరామర్శించిన ఎర్రవల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అందెబోయిన్ వెంకటేష్ యాదవ్

**ఎర్రవల్లి,మార్చి 18(ప్రజాక్షేత్రం):** జోగులాంబ గద్వాల జిల్లా ,ఎర్రవల్లి మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామ పరిధిలో ఉన్న సిద్దేశ్వర ఇండస్ట్రీస్ రైస్ మిల్లులో కూలీలుగా పనిచేస్తున్న వారి పైన ప్రమాదవశాత్తు వడ్ల నెట్లు జారి పడడంతో పలువురు తీవ్ర గాయాలపాలయ్యారు. ఈ సందర్భంగా తిమ్మాపురం గ్రామనికి చెందిన పద్మమ్మ బిసమ్మ ను ఎర్రవల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అందెబోయిన వెంకటేష్ యాదవ్ పరామర్శించి,చికిత్స నిమిత్తం ఆదుకునే విధంగా ప్రయత్నిస్తామని వారికి భరోసా కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో నరసింహ యాదవ్,నాగరాజు,వెంకటన్న తదితరులు పాల్గొన్నారు.



## ఫైనాన్స్ స్టాండింగ్ కమిటీ సమావేశంలో పాల్గొన్న అనకాపల్లి పార్లమెంటు సభ్యులు డాక్టర్ సి.ఎం రమేష్.

**ఢిల్లీ, మార్చి 18 (ప్రజాక్షేత్రం):** పార్లమెంటు భవనం లో ఫైనాన్స్ స్టాండింగ్ కమిటీ చైర్మన్ బాత్రూహరి మహాతబ్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఫైనాన్స్ కమిటీ మెంబెర్ అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సీఎం రమేష్ పాల్గొన్నారు.ఈ సమావేశంలో వియత్నం దేశ ముఖ్య ప్రతినిధులతో కలిసి పలు అంశాల మీద కమిటీ సభ్యులు తో సుదీర్ఘంగా చర్చించారు.



## మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో 8 వ రోజు రిలే నిరహారదీక్షలు

**మద్దతు తెలిపిన రంగారెడ్డి జిల్లా మాజీ స్వేరో సర్కిల్ ప్రధాన కార్యదర్శి గన్నెపాగనర్సింగ్ రావు**

**మొయినాబాద్,మార్చి 18 (ప్రజాక్షేత్రం):** మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మాన్య శ్రీ మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు ఏ బి సి డి వర్గీకరణకై గవర్నమెంట్ ఇచ్చిన మాట ప్రకారంగా వెంటనే అన్ని రంగాలలో అమలు పరచాలని మొయినాబాద్ మండల అద్యక్షులు శ్రీ కోండిగారి మహేందర్ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరహార దీక్షకు మద్దతు పలికిన రంగారెడ్డి జిల్లా మాజీ స్వేరో సర్కిల్ ప్రధాన కార్యదర్శి గన్నెపాగ నర్సింగ్ రావు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ శంకరయ్య,మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి సీనియర్ నాయకులు వెంకట్ రావు,మండల్ ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షులు డి రాజు,భిక్షపతి,భాస్కర్, చిన్న మంగళారం గ్రామ నాయకులు మొండి ఆనందం, గన్నేపాగ ప్రవీణ్ కుమార్,నడిమింటి రత్నం,గన్నేపాగ రాజు తదితరులు పాల్గొన్నారు.



## రాజీవ్ యువ వికాసం పథకాన్ని నిరుద్యోగులు వినియోగించుకోవాలి.



**-ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దొడ్డ బాలాజీ.**

**ముత్తారం, పెద్దపల్లి బ్యూరో, మార్చి18(ప్రజాక్షేత్రం):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న రాజీవ్ యువ వికాసం పథకాన్ని నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దొడ్డ బాలాజీ తెలిపారు. ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి, మ్యానిఫెస్టో కమిటీ చైర్మన్ దుద్దిల్ల శ్రీధర్ బాబు నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాజీవ్ యువ వికసం పథకాన్ని ప్రారంభించడం హర్షనీయమని అన్నారు. ఈ సందర్భంగా బాలాజీ మాట్లాడుతూ రాజీవ్ యువ వికాస పథకంతో నిరుద్యోగులు ఆర్థికంగా నిలదొక్కుకొని స్వయం ఉపాధి పొందేందుకు మార్గం ఏర్పడుతుందని ఈ పథకం ద్వారా ప్రతి నియోజకవర్గానికి ఐదు వేల మంది చొప్పున రాష్ట్రంలో ఐదు లక్షల మంది నిరుద్యోగులు స్వయం ఉపాధి పొందేందుకు సుమారు ఆరు వేల కోట్ల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. ఒక్కో లబ్ధిదారునికి 4 లక్షల వరకు రుణం మంజూరు చేసి 60 నుంచి 80శాతం వరకూ రాయితీ ఇవ్వడం సంతోషకరం అన్నారు. ఎస్సీ,ఎస్టీ, బీసీ మరియు మైనార్టీ యువతకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని మరొసారి నిరూపితమైందన్నారు. రాజీవ్ యువ వికాస పథకం సోమవారం నుండి ఆన్లైన్ ప్రక్రియ మొదలైందని ఆసక్తి కలిగిన యువత ఏప్రిల్ 5 వరకూ దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఏప్రిల్ 6 నుండి మే 31 వరకు అప్లికేషన్ల వెరిఫికేషన్ చేసి అర్హులకు తెలంగాణా ఆవిర్భావ దినోత్సవం జూన్ 2న మంజూరు పత్రాలను ప్రభుత్వం అందజేస్తుంది అన్నారు.నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని ఉపాధి పొంది ఆర్థికంగా ఎదగాలని కోరారు.

## బిజెపి జిల్లా అధ్యక్షులు డాక్టర్ కొప్పు రాజశేఖర్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలియజేసిన పి ఆనంద్ మాదిగ

**వికారాబాద్ మార్చి 18(ప్రజాక్షేత్రం):** భారతీయ జనతా పార్టీ నూతన వికారాబాద్ జిల్లా అధ్యక్షుల నియామకంలో భాగంగా వికారాబాద్ జిల్లా అధ్యక్షులుగా డాక్టర్ కొప్పు రాశేఖర్ రెడ్డి ని వికారాబాద్ జిల్లా సోమవారం సాయంత్రం ఏకగ్రీవంగా వారిని పార్టీ పెద్దలు నియమించారు. ఈ సందర్భంగా స్థానిక వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ఆయన ఆఫీసులో కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన మహాజన సోషలిస్టు పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు పి. ఆనంద్ మాదిగ ఈ కార్యక్రమంలో మిత్రులు కమల్ రెడ్డి, మురళి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర బిజెపి కౌన్సిల్ సభ్యుడు బసగళ్ల రాములు గౌడ్



**శంకర్ పల్లి మార్చి 18(ప్రజాక్షేత్రం):** రాష్ట్ర బిజెపి కౌన్సిల్ సభ్యుడిగా శంకర్‌పల్లి మండలం ఎల్వెర్తి గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు బసగళ్ల రాములు గౌడ్ నియమితులయ్యారు. ఎల్వెర్తి గ్రామ ఎంపీటీసీ సభ్యుడుగా, శంకర్‌పల్లి మండల బిజెపి అధ్యక్షుడిగా రాజకీయ జీవితాన్ని ప్రారంభించిన ఆయన అంచలంచలుగా ఎదిగారు. రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడి పదవి పార్టీ అధిష్టానం రాములు గౌడ్ కు బాధ్యతలు అప్పగించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మంగళవారం మండల కేంద్రంలో చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం నూతనంగా ఎన్నికైన రాములు గౌడ్ ను శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాములు గౌడ్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడుగా నియమించినందుకు గాను కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు ప్రభాకర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షురాలు లీలావతి బయానంద్ యాదవ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు వాసుదేవ్ కన్నా, మున్సిపల్ అధ్యక్షులు దయాకర్ రెడ్డి, నాయకులు

## రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీజ్యోతి భీమ్ భరత్



**శంకర్ పల్లి మార్చి 18(ప్రజాక్షేత్రం):** నిరుద్యోగ యువత యువ వికాసం పథకానికి దరఖాస్తు చేసుకోవాలని రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పామెన శ్రీజ్యోతిభీం భరత్ అన్నారు. ఈ మేరకు మంగళవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రజా ప్రభుత్వం సోమవారం నుంచి రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తుల ప్రక్రియను ప్రారంభించిందని తెలిపారు. ఈ దరఖాస్తులను ఏప్రిల్ 5 వరకు స్వీకరించను న్నట్టు వెల్లడించారు. జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ యువత స్వయం ఉపాధి కోసం రూ. 1 లక్ష నుంచి రూ. 3 లక్షల వరకు రుణాలు అందిస్తుందని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు.

## మంటల్లో ఇల్లు దగ్ధం.....

**10 వేలు ఆర్థిక సాయం అందించిన కత్తి రవీందర్ రెడ్డి.**



**నాంపల్లి,మార్చి 18(ప్రజాక్షేత్రం):** మహమదాపురం గ్రామానికి చెందిన బైరపాక బిక్షమయ్య తండ్రి దేవయ్య గారి ఇల్లు ఆదివారం సాయంత్రం సమయంలో అక్కడి ప్రదేశంలో మంటలు చెలరేగి వారి ఇల్లు కాలిపోవడం జరిగింది.అట్టి విషయాన్ని గ్రామస్థాయి నుంచి తెలుసుకున్న కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కత్తి రవీందర్ రెడ్డి విషయాన్ని తెలుసుకోగానే వారికి ఆర్థిక సాయం గా పదివేల రూపాయలు వారి కుటుంబానికి సహాయం చేసి వారి కుటుంబానికి అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామస్థాయిలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు గ్రామ పెద్దలు పాల్గొనడం జరిగింది.

ప్రజాక్షేత్రం
తెలుగు దినపత్రిక



# పైప్ లైన్ తవ్వారు.. గుంతలు పూడ్చడం మరిచారు.





- అడవిశ్రీరాంపూర్ హైస్కూల్లో కాంట్రాక్టర్ నిర్లక్ష్యం.
- ఆర్.డబ్ల్యూ.ఎస్ ఏఈ తనిఖీ చేసిన చర్యలు శూన్యం.

**ముత్తారం, పెద్దపల్లి మార్చి 18(ప్రజాక్షేత్రం):**ముత్తారం మండలం అడవిశ్రీరాంపూర్ గ్రామంలో హై స్కూల్ ఆవరణలో బోర్ వేసి అక్కడి నుండి గ్రామ పంచాయతీ ముందు ఉన్న మిషన్ భగీరథ ట్యాంకు వరకు నీటి సౌకర్యం కోసం నూతన పైప్ లైన్ తీశారు. పైప్ లు వేసి పైప్ ల కోసం తవ్వినటువంటి గుంతలను నామమాత్రంగా పూడ్చారు.దీంతో రోడ్డుపై మట్టి అలాగే వదిలేసి దానిపై బండ రాళ్ళను వేశారు.ఇది సింగిల్ రోడ్డు కావడంతో అడవిశ్రీరాంపూర్ గ్రామం నుండి ముత్తారం నిత్యం వందల వాహనాలు ప్రయాణిస్తాయి.దీంతో రోడ్డు సరిగా పూడ్చకపోవడంతో ఏదైనా ప్రమాదం జరిగితే భాద్యులు ఎవరని గ్రామస్తులు అటు వైపుగా వెళ్లే ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**జిల్లా పరిషత్ స్కూల్లో గుంతలు పూడ్చని కాంట్రాక్టర్.**

అడవిశ్రీరాంపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో బోర్ వేసి వాటర్ ట్యాంక్ కు కలెక్షన్ ఇచ్చారు. అయితే ఆ పైప్ ల కోసం తవ్విన గుంతలను కాంట్రాక్టర్ పూడ్చడం మరిచారు.స్కూల్ ఆవరణ కావడంతో విద్యార్థులు ప్రమాదవశత్తు ఆ గుంతల్లో పడితే భాద్యులు ఎవరని విద్యార్థుల తల్లితండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.అయితే ఎక్కడి పైపులు అక్కడే పడవేసి నామమాత్రంగా పనులు ముగించారని ఏదైనా ప్రమాదం జరిగితే సదరు కాంట్రాక్టరే భాధ్యత వహించాలని పలువురు కోరుతున్నారు.

**ఆర్.డబ్ల్యూ.ఎస్ ఏఈ తనిఖీ చేసిన చర్యలు శూన్యం.**

గత శనివారం సంబంధిత ఆర్డబ్ల్యూఎస్ ఏఈ కీర్తన పని జరిగిన ప్రదేశాన్ని పరిశీలించారు. తవ్విన గుంతలను వేసిన పైపులను చూసి సదరు కాంట్రాక్టర్ తో ఫోన్ లో మాట్లాడి పనులను త్వరగా పూర్తి చేయాలనీ ఆదేశించారు. అయినా కూడ అవేమి పట్టనట్లు నాలుగు రోజులు గడిచిన ఎక్కడ వేసిన పైపులు అక్కడే ఎక్కడ తవ్విన గుంతలు అక్కడే ఉన్నాయి. పనులను పూర్తి చేసి ప్రమాదాలు జరుగకుండా చూడాలని ఏఈ తో పాటు కాంట్రాక్టర్ ను గ్రామస్తులు కోరుతున్నారు. నాసిరకంగా పనులు చేసి నిర్లక్ష్యం చేస్తున్న కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## ఏ.ఐ. ద్వారా విద్యార్థులకు సులభతరంగా విద్య బోధన:పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

- పెద్దపల్లి జిల్లాలో 20 పాఠశాలల్లో పైలెట్ ప్రాజెక్టు కింద అమలు.
- రామగుండం లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్.

**రామగుండం,మార్చి 18(ప్రజాక్షేత్రం):** సర్కారు బడిలో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ (కృత్రిమ మేధ) ను వినియోగిస్తూ విద్యార్థులకు సులభతరంగా విద్య బోధన చేసేందుకు చర్యలు చేపట్టామని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రామగుండం మండలం గాంధీ పార్క్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, ఉర్దూ మీడియం ఎంపిపిఎస్ స్కూల్,ఇంగ్లీష్ మీడియం లను కలెక్టర్ తనిఖీ చేశారు.ఎ.ఐ విద్యా బోధన కోసం ఆయా పాఠశాలలో ఏర్పాటు చేసిన కంప్యూటర్ ల్యాబ్ లను జిల్లా కలెక్టర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ (ఏ.ఐ) ను వినియోగిస్తూ విద్యార్థుల ఆకట్టుకునేలా సులభ రీతిలో బోధన ప్రారంభించాలని అన్నారు.విద్యార్థులకు మంచి లెర్నింగ్ ఎక్స్పీరియన్స్ దక్కేలా చూడాలని కలెక్టర్ తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రయోగాత్మకంగా జిల్లా పరిధిలో ప్రాథమిక పాఠశాల విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలను పెంచేందుకు ఏ.ఐ సహాయంతో నూతన బోధన పద్ధతులను ప్రవేశపెట్టిందని మన పెద్దపల్లి జిల్లాలో 20 ప్రభుత్వ పాఠశాలలో ముందస్తుగా పైలెట్ ప్రాజెక్టు కింద ఏ.ఐ. విద్యాబోధనను ప్రారంభిస్తున్నామని అన్నారు.ఏ.ఐ. కోర్సు ప్రతి విద్యార్థికి ప్రత్యేకంగా ఉంటుందని,విద్యార్థి సామర్థ్యాన్ని అంచనా వేస్తూ దానికి అనుగుణంగా బోధన జరిగేలా ఏ.ఐ. కోర్సులు రూపొందించడం జరిగిందని అన్నారు.ప్రభుత్వ పాఠశాలలో 3 నుంచి 5వ తరగతి చదివే విద్యార్థులకు కనీస అభ్యాస సామర్థ్యాలు పెంచేలా ఎ.ఐ ను వినియోగించడం జరుగుతుందని అన్నారు.పిల్లలు తెలుగు,ఆంగ్లం బాగా చదివి,రాసేలా,గణిత అంశాల్లో పట్టు సాధించేలా చూడడమే ఈ కార్యక్రమం లక్ష్యమని అన్నారు.ప్రతి పాఠశాలలో ఇంటర్నెట్ సదుపాయంతో కంప్యూటర్లను ఏర్పాటు చేస్తారని,వెనుకబడిన విద్యార్థులను బ్యాచ్ గా ఎంపిక చేసి,తెలుగు ఆంగ్లం గణితంలో ఏ.ఐ. ద్వారా తయారు చేసిన పాఠాలు బోధిస్తారని తెలిపారు.అనంతరం జిల్లా కలెక్టర్ పాఠశాలల్లో ఏఐ పాఠాలు నేర్చుకుంటున్న చిన్నారులతో ముచ్చటించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి,ఏ.ఏం.ఓ డాక్టర్ పిఎం షేక్,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.



## రాజీవ్ యువ వికాసం పథకం నిరుద్యోగుల ఉపాధికి గొప్ప వరం:టీపీసీసీ నాయకులు బట్టు జగన్ యాదవ్



**నాంపల్లి,మార్చి 18(ప్రజాక్షేత్రం):**ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాజీవ్ యువ వికసం పథకాన్ని ప్రారంభించడం హర్షనీయమని టిపిసిసి నాయకులు బట్టు జగన్ యాదవ్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజీవ్ యువ వికాస పథకంతో నిరుద్యోగులు ఆర్థికంగా నిలదొక్కుకొని స్వయం ఉపాధి పొందేందుకు మార్గం ఏర్పడుతుందని ఈ పథకం ద్వారా ప్రతి నియోజకవర్గంలో 5 వేల మంది చొప్పున రాష్ట్రంలో 5 లక్షల మంది నిరుద్యోగులు స్వయం ఉపాధి పొందేందుకు సుమారు 6 వేల కోట్ల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందని ఒక్కో లబ్ధిదారునికి 4 లక్షల వరకు రుణం మంజూరు చేసి 6080 శాతం వరకూ రాయితీ ఇవ్వడం సంతోషకరం అన్నారు.ఎస్సీ, ఎస్టీ, బీసీ మరియు మైనార్టీ యువతకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని మరొసారి నిరూపితమైందన్నారు.రాజీవ్ యువ వికాస పథకం సోమవారం నుండి ఆన్లైన్ ప్రక్రియ మొదలైందని ఆసక్తి కలిగిన యువత ఆధార్ కార్డు, కాస్ట్ మరియు ఇన్కమ్ సర్టిఫికెట్ లు జత చెసి ఏప్రిల్ 5 వరకూ దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఏప్రిల్ 6 నుండి మే 31 వరకు అప్లికేషన్ల వెరిఫికేషన్ చేసి అర్హులకు తెలంగాణా ఆవిర్భావ దినోత్సవం జూన్ 2 రోజున మంజూరు పత్రాలను ప్రభుత్వం అందజేస్తుంది అన్నారు నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని ఉపాధి పొందాలని కోరారు.

## శ్రీహరిపురంలో ప్రముఖ వైద్యులు అజ్ఞాతంలోకి

- అలాంటి వైద్యం అందక చిరు పేదలు రోదన
- ఆ వైద్యులు అస్తవాసి మంచిది అంటున్న రోగులు



**శ్రీహరిపురం, మార్చి 18(ప్రజాక్షేత్రం):**జివిఎంసి 60 వార్డు శ్రీహరిపురం ప్రధాన మార్గంలో పేదలకు వైద్యం అందిస్తున్న ప్రముఖ వైద్యులు తిరుమల్ రావు గత కొన్నాలుగా అజ్ఞాతంలో ఉన్నారు. ఆయన వ్యక్తిగత విషయాలు వలన వైద్యం చేయకుండా ఉండిపోవడంతో ప్రజలు అలాంటి వైద్యులు రావాలి అంటూ కోరుతున్నారు.30 రూపాయలు వైద్యం మొదలుపెట్టి నేటికీ పేదలకి 100 రూపాయలకే వైద్యం అందిస్తున్న వైద్యులు. అతను అస్తవాస్తి మంచిదని పారిశ్రామిక ప్రాంతంలో ఎలాంటి రోగానికైనా చికిత్స చేస్తూ రోగులు ప్రశంస పొందుతున్నారు. కొన్నాళ్లుగా అజ్ఞాతంలో ఉండిపోవడం వల్ల రోగులు పారిశ్రామిక ప్రాంతంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సమాచారం. బయట ఎన్ని రకాలుగా అనుకున్న పేదల ఆరోగ్యానికి సంజీవిని లాగా ఆయన వైద్యం అందించడం ప్రజా మెప్పు పొందడం గమనార్హం మరి కొందరు ఆయన గురించి ఇలా అనుకుంటున్నారు పెద్ద మొత్తంలో అప్పులు చేసి తీర్చలేక ఉడయించాడని బయట పుకార్లు చక్కర్లు కొడుతున్నాయి. వాస్తవాలు ఎలా ఉన్నా అలాంటి వైద్యులు కావాలి అంటూ ప్రజలు కోరడం గమనార్హం. అధిక మొత్తంలో రోగులు ఆయనకి చరవాణి ద్వారా సంప్రదిస్తున్నారని సమాచారం. అతి త్వరలో తన క్లినిక్ ద్వారా సేవలు కొనసాగించేందుకు వస్తారని విశ్వసనీయ సమాచారం.



## శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం నూతన కమిటీ ప్రమాణ స్వీకారం

**దేవాలయ కమిటీ చైర్మన్ గా బొబ్బిళ్ళ మురళి**

**చౌటుప్పల్,మార్చి 18(ప్రజా క్షేత్రం):**

శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం చౌటుప్పల నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం ఈరోజు దేవాలయ ఆవరణలో ఘనంగా దేవాదాయ ధర్మాదాయ శాఖ ఇన్స్పెక్టర్ శ్రీమతి వెంకటలక్ష్మి గారు చైర్మన్ మరియు ధర్మకర్తలను ప్రమాణ స్వీకారం చేయించారు.చైర్మన్గా బొబ్బిళ్ళ మురళి, ధర్మకర్తలుగా కామిశెట్టి చంద్రశేఖర్ గుప్తా, గుర్రం వెంకటేశం, వరకాల వెన్నెల రవి గౌడ్, తూర్పాటి నరసింహ గార్లను ప్రమాణ స్వీకారం చేయించారు ఈ సందర్భంగా చైర్మన్గా ప్రమాణ స్వీకారం చేసిన బొబ్బిళ్ళ మురళి మాట్లాడుతూ గౌరవ మునుగోడు శాసనసభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నాపై నమ్మకంతో ఈ యొక్క దేవాలయ చైర్మన్గా మరియు మా ధర్మకర్తలను ఎన్నిక చేయడంలో సహకరించినందున మరింత బాధ్యతతో దేవాలయ అభివృద్ధికి పాటుపడతామని ఈ సందర్భంగా చౌటుప్పల్ ప్రాంత వివిధ రాజకీయ నాయకులు వ్యాపారస్తులు పుర ప్రముఖులు దేవాలయాభివృద్ధికి సహకరించాలని కోరారు. సీతారామచంద్రస్వామి దేవాలయ కమిటీ చైర్మన్ మరియు ధర్మకర్తల ఎన్నిక సంబంధించి సహకరించిన కాంగ్రెస్ పార్టీ పెద్దలకు పూర్వక ధన్యవాదాలు ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ పురపాలక మాజీ చైర్మన్, వెన్ రెడ్డి రాజుగారు, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ఇన్చార్జి పబ్బు రాజు గౌడ్, చిలుకూరు ప్రభాకర్ రెడ్డి మాజీ జెడ్పిటిసి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల ఇంద్రసేనారెడ్డి మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు సూరి నరసింహ గౌడ్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు బోయ దేవేందర్ మాజీ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు మోగుదాల రమేష్ గౌడ్, బడుగు మాణిక్యం, ముత్యాల భూపాల్ రెడ్డి గారు, మాజీ కౌన్సిలర్స్ సంద గల్ల విజయ, బొడిగె అరుణ బాలకృష్ణ గౌడ్, దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి, మంచి కంటి భాస్కర్ గుప్తా సోమవారపు సత్తయ్య గుప్తా, మునుకుంట్ల సత్యనారాయణ గౌడ్, గుజ్జుల రవీందర్ రెడ్డి, బడుగు శ్రీరాములు, పోలోజు రాజు, అమ్మానాన్న పుణ్యక్షేత్రం వ్యవస్థాపకులు గట్టు శంకర్ గారు, పాశం సంజయ్ బాబు, బొంగు జంగయ్య గౌడ్, కోసనం రామిరెడ్డి ఉష్కాగుల రమేష్ గౌడ్ రావుల స్వామి, కేతరాజు అచ్చయ్య, బడుగు బాలరాజు, కామిశెట్టి వెంకటేశ్వర్లు, చింతల తిరుమలరెడ్డి, ఉడుగు శ్రీనివాస్ గౌడ్, లింగాల లింగస్వామి గౌడ్, బత్తుల విప్లవ గౌడ్, దేప రాజు, చెరుకు లింగస్వామి గౌడ్, పందుల రాజేష్ గౌడ్, బొబ్బిలి శ్రీనివాస్, బొబ్బిలి రాజు, బొబ్బిళ్ళ సామ్రాట్, బండమీద ఎల్లయ్య, దేవాలయ ప్రధాన అర్చకులు శ్రీ పెద్ది సుధాకర్ శర్మ గారు, అయ్యప్ప స్వామి దేవాలయ అర్చకులు ఓంకార్ శాస్త్రి గారు, చింతల సాయిలు, ఉప్పు ఆంజనేయులు, గోష్క బిక్షపతి, గోష్క అంజయ్య, నాంపల్లి శ్రీనివాస గుప్తా, కంచరకుంట్ల రామ్ రెడ్డి, పస్తం గంగరాములు, చిరంజీవి పాక, చింతకింది అంజయ్య గౌడ్, నాగభూషణ్ చారి, అనుముల శ్రీనివాస్, గోశిక రవి, ఉడుగు రమేష్ గౌడ్, మునుకుంట్ల జంగయ్య గౌడ్, పబ్బు శిరిగౌడ్, దాకోజి అజయ్, తదితరులు పాల్గొన్నారు.

## టీం హోప్ సేవా కార్యక్రమం కేజీబివి విద్యార్థినులకు పరీక్షా సామాగ్రి పంపిణీ




**చదువు వల్ల సమాజంలో గౌరవం లభిస్తుంది:తహశీల్దార్ సునీతా ఎలిజబెత్**

**ఖమ్మం,మార్చి 18 (ప్రజాక్షేత్రం):**సమాజ సేవలో ముందుండే టీం హోప్ ఫౌండేషన్ మరోసారి విద్యార్థులకు సహాయంగా నిలిచింది ముదిగొండ మండలంలోని న్యూ లక్ష్మీపురం గ్రామంలో ఉన్న కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో పదవ తరగతి విద్యార్థినులకు పరీక్షా సామాగ్రిని పంపిణీ చేసింది.ఈ కార్యక్రమంలో ముదిగొండ మండల తహశీల్దార్ సునీతా ఎలిజబెత్ ముఖ్య అతిథిగా పాల్గొని టీం హోప్ సభ్యులతో కలిసి విద్యార్థినులకు పరీక్షా ఫ్యాడ్, స్కేల్, బ్లూ పెన్, బ్లాక్ పెన్, పెన్సిల్, షార్ప్ నర్, ఎరేజర్,పౌచ్ మొదలైన సామాగ్రిని అందించారు.ఈ సందర్భంగా టీం హోప్ సభ్యులు తహశీల్దార్ సునీతా ఎలిజబెత్ మాట్లాడుతూ యువతులు ఉన్నత చదువులు చదివి ఉత్తమ పౌరులుగా ఎదగాలని చదువు వల్ల సమాజంలో గౌరవం లభిస్తుందన్నారు ప్రతీ ఒక్కరు చదువుకుని ఉన్నత ఉద్యోగాలు చేయాలని సూచించారు. విద్యార్థులు పరీక్షలను ఆత్మవిశ్వాసంతో ఎదుర్కొని ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరారు. విద్యార్థుల భవిష్యత్‌కు మద్దతుగా టీం హోప్ ఫౌండేషన్ చేస్తున్న సేవా కార్యక్రమాలు ఎంతో ఆదర్శప్రాయమైనవి అని పేర్కొన్నారు అనంతరం కేజీబివి విద్యార్థినులు మరియు పాఠశాల యాజమాన్యం టీం హోప్ ఫౌండేషన్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. తమకు అందించిన సహాయానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ,భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలు జరగాలని ఆకాంక్షించారు. అలాగే సేవా భావంతో ముందుకు సాగుతున్న సిద్ధాంతపు సంహిత, సిద్ధాంతపు సన్విత, సిద్ధాంతపు సిద్ధు సిద్ధార్థ మరియు టీం హోప్ సభ్యులు నేతృత్వంలోని టీం హోప్ సంస్థ మరిన్ని విద్యా, సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహించేందుకు సిద్ధంగా ఉందన్నారు ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి రమణయ్య, రెవిన్యూ ఇన్స్పెక్టర్ వహీదా సుల్తానా,ప్రసన్న కుమార్ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం టీచర్లు ఐ.కవిత, ఎస్కే యాస్మిన్, జీ.సుజాత, తెలుగు టీచర్ కే.సుమలత, ఫిజిక్స్ టీచర్ కే.సుమలత తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్య (పీ పీ పీ) విధానాన్ని నిలిపివేయాలి

**రౌండ్ టేబుల్ సమావేశంలో వివిధ రంగాల మేధావులు**



**విశాఖపట్నం,మార్చి 18(ప్రజాక్షేత్రం):**రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వైద్యరంగంలో ప్రమాదకరమైన ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్య(పీ పీ పీ) విధానాన్ని తీసుకువచ్చిందని, వెంటనే దానిని నిలిపివేయాలని పీపుల్ ఫర్ ఇండియా ప్రతినిధి బి ఎల్ నారాయణ విజ్ఞప్తి చేశారు. డాబా గార్డెన్స్,అల్లూరి విజ్ఞాన కేంద్రంలో మంగళవారం నూతన వైద్య కళాశాలల ప్రైవేటీకరణ ఆపాలని వివిధ రంగాల మేధావులతో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత మూడు సార్లు ఎన్నికలు జరిగినప్పుడు భూగర్భ గనులు సంపదను కార్పొరేట్ కంపెనీలకు అప్ప చెప్పడానికే ఎన్నికల్లో గెలిచినవారు మొగ్గు చూపించారన్నారు. వీరు ఎలక్షన్లో గెలవడానికి ఎలక్ట్రికల్ బాండ్ల ద్వారా భారీగా నగదు అందిస్తున్నారని తెలిపారు. ఒకప్పుడు నెంబర్ వన్ గా ఉన్న బిఎస్ఎన్ఎల్ ని కావాలని నీరు గారుస్తున్నారన్నారు.అప్పటి అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఇన్సూరెన్స్ని ప్రైవేట్ కంపెనీలు అనుమతి ఇస్తామంటే, అప్పట్లో బీజేపీ స్వదేశీ కాపాడాలని వ్యతిరేకించి,అధికారంలోకి రాగానే ఇన్సూరెన్స్ ని ప్రైవేట్ చేసేసారని విమర్శించారు. ప్రజల దాచుకున్న డబ్బులను కూడా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలకు అప్పగిస్తుందని విమర్శించారు. పబ్లిక్ సెక్టార్స్ ను అభివృద్ధి చేయాల్సింది పోయి, కార్పొరేట్ కంపెనీలకు అమ్మేస్తున్నారని తెలిపారు. రాజ్యాంగంలో నిర్బంధ ఉచిత విద్య అని రాసుకున్న, దానిని పాలకులు అమలు చేయకుండా విద్యను ప్రైవేట్ పరం చేస్తున్నారని మండిపడ్డారు.ప్రభుత్వ వైద్య విద్యాసంస్థలను నాశనం చేశారన్నారు. ప్రైవేటు వైద్య కళాశాలకు అనుమతిలిస్తూ ఏదో ఉద్ధరించినట్టు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చెబుతున్నాయన్నారు. స్టీల్ ప్లాంట్ భూముల విలువ పెరగడంతో నిర్వీర్యం చేసి వాటిని అమ్మేయడానికి కేంద్రం కుట్ర పన్నిదన్నారు. కార్పొరేట్ అనుకూల, ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతి ఒక్కరు వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. ప్రజలంతా ఐక్యమే ఉద్యమిస్తే తప్ప ఫలితం లేదని స్పష్టం చేశారు. ప్రజా ఆరోగ్య వేదిక ప్రధాన కార్యదర్శి టీ కామేశ్వరరావు మాట్లాడుతూ గుజరాత్ లో ప్లేగు వ్యాధి వచ్చినప్పుడు అక్కడి ప్రభుత్వ ఆసుపత్రిని ఆదానికి అప్పగించి,తర్వాత ప్రైవేటుపరం చేశారని గుర్తు చేశారు. ప్రభుత్వ సంస్థలు ఏవైనా ఒక్కసారి ప్రైవేట్ వారి చేతులలోకి వెళితే ఇక అంతే సంగతులు అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి లేకపోతే పేదవారి వైద్యం పరిస్థితి ఏంటి అని ప్రశ్నించారు. ఇటీవల స్విజ్జర్ ల్యాండ్ లోని దావోస్ కి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఓ ఐఏఎస్ అధికారి కలిసి వెళ్లినప్పుడు అక్కడ అధికారి జారిపడ్డారని, మెరుగైన వైద్యం కోసం చంద్రబాబు అక్కడ వారిని మంచి కార్పొరేట్ ఆసుపత్రిలో అతనిని చేర్చాలని కోరగా, ఇక్కడ ప్రైవేట్ కార్పొరేట్ ఆసుపత్రి లేవని,అంతా ప్రభుత్వమే అని చెప్పి, అందులో చేర్చి చికిత్స అందించారని తెలిపారు. పాలకులు ఇది గుర్తించి పి పి పి పద్ధతిని వెనక్కి తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సమావేశంలో రిటైర్డ్ డిఎంహెచ్వో డాక్టర్ పి రామారావు, ఏఎంసీ రిటైర్డ్ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్ ఎన్ రాజు, రిటైర్డ్ స్టీల్ ప్లాంట్ ఉద్యోగి డాక్టర్ కిరణ్, మానసిక వైద్యులు డాక్టర్ నిహాల్, ఐ శేషు కుమార్, వార్వా ప్రెసిడెంట్ గణేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎండిన వరి పంటకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలి: కొమ్ము గణేష్



**చండూరు మార్చి 18(ప్రజాక్షేత్రం):**ఎండిన వరి పంట పొలాలకు నష్టపరిహారం ఒక ఎకరానికి 30 వేలు రూపాయలు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని సామాజిక ఉద్యమకారుడు కొమ్ము గణేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఎండిపోయిన వరి పంట సాగు రైతులని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు. ప్రైవేటు అప్పులు తెచ్చి,ఆరుగాలం కష్టపడి సాగుచేసిన పంట పొలాలు ఎండిపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాలలో వ్యవసాయ అధికారులు, రెవెన్యూ అధికారులు గ్రామాలను సందర్శించి పంటల వారీగా, రైతులకు నష్టపరిహారం అంచనా వేసి ఎకరానికి వరి పంట పొలాలకు 30 వేల రూపాయలు, నష్టపరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని సామాజిక ఉద్యమకారుడు కొమ్ము గణేష్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అన్ని పంటలకు మద్దతు ధర చట్టం చేయాలని నష్టపోయిన రైతులందరికీ పంట రుణమాఫీ చేయాలని, తిరిగి విత్తనాలు ఉచితంగా సరఫరా చేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

# చర్చిలపై చర్యలు తీసుకోవడానికి ఆర్డర్ వేసి వెనక్కి

- **పవన్ కళ్యాణ్ తమ్ముడు అని పిలవాలంటే సిగ్గుగా ఉంది**
- **ప్రజాశాంతి పార్టీ అధ్యక్షులు కే ఏ పాల్**



**విశాఖపట్నం మార్చి 18(ప్రజాక్షేత్రం):** డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఫిబ్రవరి 2న ఒక ఇల్లీగల్ ఆర్డర్ పాస్ చేశారని ప్రజాశాంతి పార్టీ అధ్యక్షులు కే ఏ పాల్ తెలిపారు. మంగళవారం మధ్యాహ్నం ఆర్టీసీ కాంప్లెక్స్ పాల్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తూర్పుగోదావరి జిల్లాకు చెందిన గుర్తుతెలియని వ్యక్తి చర్చిలను స్వాధీనం చేసుకోవాలని పవన్ కి ఫిర్యాదు చేశారని, వెనక ముందు ఆలోచించకుండా అన్ని జిల్లాల్లోని క్రైస్తవ చర్చిలకు అనుమతి ఉన్నది లేనిది గుర్తించి చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆర్డర్ విడుదల చేశారని తెలిపారు. చర్చిలపై చర్యలు తీసుకోవడానికి పవన్ కళ్యాణ్ కి దమ్ముందా అంటూ, పదో తారీఖున ఆ ఆర్డర్ ని పవన్ ఉపసంహరించుకున్నారని తెలిపారు. చర్చిల ఆస్తులను లాక్కోవాలని మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి ప్రయత్నించారని, అందుకే ఆయనకు దేవుడు శిక్ష విధించారన్నారు. జడ్జి గిరిధర్ ద్వారా చర్చిల చారిటీలను తీసుకోవాలని చూస్తున్నారని, వారిని దేవుడు చూసుకుంటారని ఆయన హెచ్చరించారు. పవన్ కళ్యాణ్ తమ్ముడు అని పిలవాలంటే సిగ్గుగా ఉందని అన్నారు. హిందీ భాష తొమ్మిది భాషలను నాశనం చేసిందని, ఇప్పుడు తమిళనాడులో హిందీ భాష వ్యతిరేకతపై పవన్ కళ్యాణ్ కేంద్ర ప్రభుత్వానికి మద్దతు పలకడం విడ్డూరంగా ఉందన్నారు. చర్చి ఫాదర్ వద్ద మూడో భార్యతో కలిసి ఆశీర్వాదం తీసుకున్నారని, ఆ చిత్రాన్ని కేఏ పాల్ మీడియాకు చూపించారు. హిందూ ముస్లిం క్రిస్టియన్ల మధ్య పవన్ కళ్యాణ్ చిచ్చు పెట్టాలని చూస్తున్నారని విమర్శించారు. నాస్తికుడు అంటాడని, బాప్తిజం తీసుకొని క్రిష్టియన్ అంటారని, ఇప్పుడేమో పవన్ సనాతన ధర్మం అంటూ వంత పాట పాడుతున్నారని ఎద్దేవా చేశారు. గెలవకు ముందు కుటుంబ రాజకీయాలను వ్యతిరేకించిన పవన్, నేడు సోదరుడు నాగబాబుకు పదవి కట్టబెట్టాలని చూస్తున్నారన్నారు. తాను ఏదైనా న్యాయ పోరాటం చేస్తానని పాల్ స్పష్టం చేశారు. మార్చి 31న విశాఖలోని తమ చారిటీలను సీజ్ చేస్తామని జీవీఎంసీ ప్రకటించిందని, వెంటనే వెనక్కి తీసుకోవాలని, లేనిపక్షంలో జ్యుడీషియల్ ద్వారా న్యాయ పోరాటం చేస్తానని హెచ్చరించారు. స్టీల్ ప్లాంట్ అమ్మకం కాకుండా కోర్టులో కేసు వేసి కాపాడానని గుర్తు చేశారు. ప్రజాశాంతి పార్టీని లేకుండా చేయాలని కుట్ర జరుగుతుందని తెలిపారు. తన వెంట పద్దెనిమిది పార్టీలు ఉన్నాయని, భయపడే ప్రసక్తే లేదని చెప్పారు. ఊసరవల్లి లాగా పవన్ కళ్యాణ్ చంద్రబాబు నాయుడు మారుతారని, తాను ప్రజాశాంతి పార్టీని నమ్ముకుని ప్రజల కోసం పనిచేస్తానని స్పష్టం చేశారు.

# త్యాగాలు చేసిన ఉద్యమకారులను గుర్తించండి


- **అసెంబ్లీ సమావేశంలో బిల్లు ప్రవేశ పెట్టాలి**
- **జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంగిశెట్టి క్రిస్టఫర్**



**వలిగొండ,మార్చి 18(ప్రజాక్షేత్రం):** రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టిన విధంగా, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాటాలు చేసిన ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలంతో పాటు 25 వేల రూపాయలు పెన్షన్ ఇస్తామని చెప్పడం జరిగింది.ప్రభుత్వం వచ్చి కూడా సంవత్సరం దాటిపోయింది,ఇప్పటికీ అనేక మంది ఉద్యమకారులు చనిపోయారని మరి కొంతమంది రోడ్డు మీద అడ్డ కూలీలుగా మారారని,ఈ అసెంబ్లీ సమావేశంలోనే బిల్లు ప్రవేశపెట్టి ఉద్యమకారులను ప్రభుత్వం ఆదుకోవాలని, టి యు జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంగిశెట్టి కిష్టఫర్ అన్నారు.తెలంగాణ రాష్ట్రం అంటే నే ,త్యాగాలు ,పోరాటాలు, అలాంటి పోరాటాలు చేసి, అనేకమంది బలిదానాలు చేసి ఉద్యమకారులు జైలు జీవితం గడిపి, కేసులుమీద వేసుకొని నష్టపోయారని వారిని ఆదుకోవాలని క్రిస్టఫర్ డిమాండ్ చేశారు.

# అరూరు లో పదవ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్స్ ప్యాడ్స్ అందజేసిన పూర్వ విద్యార్థులు

**వలిగొండ,మార్చి 18(ప్రజాక్షేత్రం):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని అరూరి గ్రామంలో,పూర్వ విద్యార్థులు 2007_2008 ssc బ్యాచ్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆరో తరగతి నుండి పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు ,ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయుల సమక్షంలో, ఆరూరు స్కూల్లో ఉన్న 6 నుండి 10వ తరగతి విద్యార్థులకు ఫైనల్ పరీక్ష రాయడానికి, కావలసిన వస్తు సామాగ్రి పెన్నులు, ప్యాడ్స్ ,జామంటది బాక్స్, అందించారు, పరీక్ష రాయడానికి కావలసిన వస్తువులు సామాగ్రాన్ని అందించినందుకు ప్రధానోపాధ్యాయులు మరి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు 2007_2008 బ్యాచ్ కి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బొల్ల కృష్ణ, వేముల అనిల్ కుమార్, బత్తిని సతీష్ ,చాడ స్వామి, నరేష్, ఇతరులు పాల్గొన్నారు.



# క్రమశిక్షణతో కూడిన చదువు ఉన్నతమైన మార్గానికి బాట.

- **చదువు ద్వారానే మీ భవిష్యత్తు మారుతుంది.**
- **జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చైర్మన్ జి ఇందిర.**

**నాంపల్లి మార్చి 18(ప్రజాక్షేత్రం):** టెన్త్ క్లాస్ విద్యార్థిని, విద్యార్థులు వీడ్కోలు కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చైర్మన్ జి ఇందిర పాల్గొన్నారు. అనంతరం ఆమె విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి. మాట్లాడారు క్రమశిక్షణతో కూడిన విద్య భవిష్యత్తులో బంగారు బాటగా ఉంటుంది. విద్యార్థులు ఎప్పుడూ చదువు విస్మరించవద్దు చదువు మీ తలరాతను మారుస్తుంది. టెన్త్ క్లాస్ విద్యార్థిని విద్యార్థులు నాంపల్లి మండలానికి, మంచి పేరు తీసుకురావాలని విద్యార్థిని విద్యార్థులను ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అజయ్ కుమార్, ఉపాధ్యాయులు, మహిళా ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు గ్రామ పెద్దలు కార్యక్రమంలో పాల్గొన్నారు.



## చివరి ఆయకట్టు మంథని వరకు సాగునీరు

# చేరేలా చర్యలు:పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష





- **ఆసుపత్రి మరమ్మత్తు పనులు సకాలంలో పూర్తి చేయాలి.**
- **తబితం ఆశ్రమ భవన నిర్మాణ పనులకు ప్రతిపాదనలు సమర్పించాలి.**
- **బాల సదనం పిల్లలకు అవసరమైన అన్ని వసతులు కల్పించాలి.**
- **రామగుండం,పెద్దపల్లి లో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్.**

**రామగుండం,మార్చి18(ప్రజాక్షేత్రం):**

చివరి ఆయకట్టు మంథని వరకు ఎలాంటి అవాంతరాలు లేకుండా సాగు నీరు చేరేలా చర్యలు తీసుకోవాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.మంగళవారం రామగుండం,పెద్దపల్లి ప్రాంతాలలో విస్తృతంగా పర్యటించారు.గోదావరిఖని జనరల్ ఆసుపత్రి నూతన భవన నిర్మాణ పనులు,ప్రస్తుత ఆసుపత్రిలోని అంతర్గత మరమ్మత్తు పనులను,రామగుండం వీర్లపల్లి లోని ఈశ్వర కృప వృద్ధాశ్రమం,తబితం ఆశ్రమం,పెద్దపల్లి మండలం అప్పన్నపేట వద్ద ఎస్సారెస్పీ కాలువ,పెద్దపెల్లి పట్టణంలోని కూనారం రోడ్ సమీపంలో గల బాల సదనం భవనాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గోదావరిఖని ఆసుపత్రిలో వస్తున్న రోగులు వారికి అందుతున్న సేవలు వివరాలను కలెక్టర్ తెలుసుకున్నారు.ఆసుపత్రి భవన నిర్మాణ పనులు,ఆస్పత్రి లోపల చేపట్టిన అంతర్గత మరమ్మత్తు పనులను వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.గోదావరిఖని లోని ఈశ్వర కృప వృద్ధాశ్రమంలో వృద్ధులకు అవసరమైన వస్తువుల కల్పనకు చర్యలు తీసుకోవాలని అన్నారు.అనంతరం రామగుండంలోని తబిత ఆశ్రమాన్ని పరిశీలించి తబిత ఆశ్రమంలో ఆగిన భవన నిర్మాణ పనులు పూర్తి చేసేందుకు అవసరమైన నిధులకు ప్రతిపాదనలు తయారు చేయాలని కలెక్టర్ జిల్లా సంక్షేమ అధికారిని ఆదేశించారు.పెద్దపల్లి మండలంలోని అప్పన్నపేట గ్రామంలో ఎస్సారెస్పీ కెనాల్ వద్ద ఎస్సారెస్పీ నుంచి విడుదలయ్యే నీటిని సమర్థవంతంగా వినియోగించుకోవాలని,చివరి ఆయకట్టు మంథని వరకు సాగు నీరుకు అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలని,రైతులకు అవసరమైన సాగునీటి సరఫరా లో ఎలాంటి అవాంతరాలు ఉండటానికి వీలు లేదని కలెక్టర్ అధికారులకు సూచించారు.పెద్దపల్లిలోని బాలసదనం ప్రారంభించిన మూడు నెలల సమయంలోనే 18 మంది పిల్లలు చేరడం పట్ల కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు.బాల సదనంలోని పిల్లలకు అవసరమైన అన్ని రకాల వసతులు కల్పించాలని,పిల్లలు సంతోషంగా గడిపేందుకు వీలుగా అవసరమైన నిధులను ప్రత్యేకంగా మంజూరు చేయడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా సంక్షేమ శాఖ అధికారి వేణుగోపాల్,ఈఈ నీటి పారుదల శాఖ శ్రీనివాస్,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# దివంగత జర్నలిస్టు పిల్లల స్కూలు ఫీజులకు డా.కంచర్ల ఆర్థిక సహాయం

**ఇద్దరు పిల్లల స్కూలు ఫీజులు తాను చెల్లిస్తానని బరోసా**



**విశాఖపట్నం, మార్చి 18(ప్రజాక్షేత్రం):** ఆపన్నులకు నేనున్నాంటూ ఉదారంగా ముందుకి వచ్చే విశాఖ దానకర్ణుడు, విద్యాదాత, కంచర్ల వర్కింగ్ జర్నలిస్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్(కెడబ్ల్యూజేడబ్ల్యూఏ) ఉపకార్ ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, డా.కంచర్ల అచ్యుతరావు దివంగత జర్నలిస్టుల కిషోర్ పిల్లల స్కూలు ఫీజుల నిమిత్తం ఈరోజు రూ.10 ఆర్థిక సహాయాన్ని అందించారు. ఇటీవలే జర్నలిస్టు మృతిచెందడంతో ఆ సమయంలో ఆ కుటుంబానికి అండగా ఉంటానని, తనవంతు సహకారం అందిస్తానని మాటిచ్చారు. అందులో భాగంగానే జర్నలిస్టు భార్య రేణుక పట్నాయక్ అభ్యర్థన మేరకు రూ.10 మొత్తాన్ని స్కూలు పిల్లల ఫీజుల నిమిత్తం అందజేశారు. ఈ సందర్భంగా డా.కంచర్ల విశాఖలో మీడియాతో మాట్లాడుతూ, నగరంలోని ఏ జర్నలిస్టు కుటుంబమూ ఇబ్బందులు పడకూడదని.. అందునా విధినిర్వహణలో మృతిచెందిన జర్నలిస్టుల కుటుంబాలను ఆదుకోవడం, వారకి సహాయం అందించడం తన కర్తవ్యంగా భావిస్తున్నానని అన్నారు. ఎవరూ ఏ విషయంలోనూ అదైర్య పడొద్దని.. ఏ సమయంలోనైనా కష్టమని తెలిస్తే.. డా.కంచర్ల అచ్యుతరావు ఉన్నారనే ధైర్యం మీడియా కుటుంబంలో ఉండాలన్నారు. వారి కష్టాల అనుచర గణం తన దృష్టికి తీసుకువస్తుందని..వెంటనే ఆర్థిక సహాయం అనుకున్న వ్యక్తులకు అందుతుందన్నారు. అంతేకాకుండా దివంగత జర్నలిస్టు కుటుంబంలోని పిల్లలకు చదువులకి అవసరమై ఆర్థిక సహాయం కూడా ఉపకార్ ఛారిటబుల్ ట్రస్ట్ నుంచే చేస్తామని కూడా ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. అంతేకాకుండా ఆ కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా ఉండేందుకు కూడా ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని వివరించారు. మీడియాలో పనిచేసే ఏ జర్నలిస్టు, వారి పిల్లలు చదువులోనూ, కష్టంలో నిరుత్సాహ పడకూడదని.. వాళ్లందరికీ సహాయం చేయడానికి తాను ఎల్లప్పుడూ సిద్దంగా ఉంటానని భరోసా ఇచ్చారు.

**డా.కంచర్ల సహాయం జీవితంలో మరువలే**

ఇంటి పెద్ద కాలం చేసిన మా కుటుంబంలో పిల్లల చదువులకు ఉపకార్ ఛారిటబుల్ ట్రస్టు నుంచి ఫీజులు చెల్లిస్తామని కంచర్ల వర్కింగ్ జర్నలిస్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్(కెడబ్ల్యూజేడబ్ల్యూఏ) ఉపకార్ ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, డా.కంచర్ల అచ్యుతరావు హామీ ఇవ్వడంలో అందులో భాగంగా రూ.10వేలు తక్షణ సహాయం చేయడం మాకు ఎంతగానో స్వాంతన కలిగించిందని.. మా కుటుంబం ఇబ్బందులు పడకుండా ఉండేందుకు గాను వారి సంస్థల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించి మా కుటుంబాన్ని నిలపెద్దడానికి వచ్చిన మహా మనిషి డా.కంచర్ల అని.. ఇంత మంచి దాత సహాయాన్ని తమ కుటుంబం జీవితాంతం గుర్తుంచుకుంటుందని చెప్పారు. తమకు ఆర్థిక సహాయాన్ని అందిస్తూ.. పిల్లల చదువులకు ఇతోధికంగా ఆర్థిక తోడ్పాటు అందిస్తున్న డా.కంచర్ల సహాయ సహకారాలు అందిస్తున్నాని అన్నారు. ఎందరో నిరుపేదలకు పెద్ద ఎత్తున దాన ధర్మాలు చేసే మనసున్న మారాజు డా. కంచర్ల అని ఆమె కొనియాడారు. అలాంటి మంచి వ్యక్తిని దేవుడు చల్లగా చూడాలని మరింత మంది జర్నలిస్టుల కుటుంబాలను ఆదుకొని, సహాయం అందించే ఆర్థిక తోడ్పాటు ఆదేవుడు అందించాలని ఆకాంక్షించారు. తమ కుటుంబం మొత్తం ఆయనకు, ఉపకార్ ఛారిటబుల్ ట్రస్ట్ కి రుణపడి ఉండిపోతామని ఆనందం వ్యక్తం చేశారు. దివంగత జర్నలిస్టు కుటుంబానికి డా.కంచర్ల ఆర్థిక సహాయం అందించడం, ఆ కుటుంబంలోని వ్యక్తికి ఉద్యోగ అవకాశం కల్పినకు ముందుకొచ్చిన డా.కంచర్ల సేవానిరతిపై విశాఖలోని జర్నలిస్టులు, సంఘాలు హర్షం వ్యక్తం చేశాయి.

# సంజీవరెడ్డి భవన్ వద్ద ఘనంగా సంబరాలు




**ఖమ్మం,మార్చి 18 (ప్రజాక్షేత్రం):** ఖమ్మం నియోజవర్గం శాసనసభ్యులు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ పిలుపు మేరకు ఖమ్మం నియోజకవర్గ కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం బీసీ లకు 42% రిజర్వేషన్ బిల్లును అసెంబ్లీలో ఆమోదించిన సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ నందు ఘనంగా సంబరాలు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిన్న అసెంబ్లీలో బీసీలకు 42% రిజర్వేషన్ కల్పిస్తూ బిల్లును ప్రవేశపెట్టి ఆమోదించిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు, టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఉపసంఘం చైర్మన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి, అదేవిధంగా జిల్లా మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మరియు క్యాబినెట్ మంత్రి కి ధన్యవాదాలు తెలుపుతూ ఖమ్మం నియోజకవర్గంలో సంబరాలు... జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ వద్ద ఘనంగా సంబరాలు నిర్వహించారు.... ఈ సందర్భంగా నగర మేయర్ పునుకొల్లు నీరజ గారు, జిల్లా కాంగ్రెస్ నాయకులు సాదు రమేష్‌రెడ్డి జిల్లా అనుబంధ సంఘాల అధ్యక్షులు దొబ్బల సౌజన్య కొత్త సీతారాములు సయ్యద్ గౌస్ సయ్యద్ ముజాహిద్ హుస్సేన్ మరియు కార్పొరేటర్లు కమర్తపు మురళి, రాపర్తి శరత్, చామకూరి వెంకటనారాయణ, మందడపు లక్ష్మి మనోహర్, గజ్జెల్లి వెంకన్న , జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షుడు బమ్మిడి శ్రీనివాస్ యాదవ్, గజ్జి సూర్యనారాయణ, నగర ఓబీసీ సెల్ అధ్యక్షులు బాణాల లక్ష్మణ్, రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు జెర్రిపోతుల అంజని కుమార్ లు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్,ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు ఏ ఐ సీ సీ అగ్రనేత రాహుల్ గాంధి భారత్ జోడో యాత్రలో ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీల పక్షపాతిగా దేశంలో ఎక్కడ అమలుపరచని బీసీ రిజర్వేషన్ మొట్టమొదటిగా జనాభా తమాషా ప్రకారం జనాభా లెక్కలు జరిపించి ఈనాడు బీసీలు అధికంగా ఉన్నారు వాళ్లకు సరైన ప్రాధాన్యత కల్పించే విధంగా కార్యాచరణ తీసుకొని నిన్న అసెంబ్లీలో బీసీల పక్షపాతిగా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరించి 42% రిజర్వేషన్ను అసెంబ్లీలో ప్రవేశపెట్టి మంత్రివర్గం ఆమోదం పరిచిన విధానానికి హర్షిస్తూ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో సంజీవరెడ్డి భవన్ నందు మిఠాయిలు పంచుతూ బాణాసంచా కాల్చే సంబరాలు నిర్వహించుకున్నారు. ఇది చాలా శుభ పరిణామం ఆనందదాయకం అదేవిధంగా క్యాబినెట్ మంత్రి వర్గానికి రాష్ట్ర ప్రభుత్వానికి బీసీల పక్షాన ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాము... ఈ కార్యక్రమంలో వీరితోపాటు జిల్లా కాంగ్రెస్ నాయకులు మద్దినేని రమేష్, జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు వేజెండ్ల సాయి, క్రాంతి,ఖమ్మం నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ ఏలూరి రవికుమార్, నగర కాంగ్రెస్ నాయకులు కిలారి అనిల్ కుమార్, దొడ్డా ప్రవీణ్ కుమార్, పర్వత శ్రీనివాస్,బండి నాగేశ్వరరావు, అభిరామ్, ఫరీద్ ఖాద్రి, ఊరుకొండ చంద్రిక, సుగుణ, జ్యోతి, లక్ష్మి సుగుణ, భవాని,కృష్ణవేణి, రమాదేవి,దుంపటి నగేష్, సత్యాల వెంకటేశ్వర్లు, తాతా రఘురాం, గుత్తా వేంకటేశ్వర్లు, నాగరాజు, బాబా, భూక్యా సురేష్ నాయక్, ఇబ్రహీం, శివ కుమార్,రామక్రిష్ణ గౌడ్, కాసిన్ని శ్రీనివాస్, సందీప్, నజీం, నాగరాజు,రమేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో ప్రజల కోసం పనిచేసే వారిని ఎన్నుకోవాలి.

**వలిగొండ మార్చి 18(ప్రజాక్షేత్రం):** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజల కోసం పోరాడే వ్యక్తులను గెలిపించుకోవాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి జహంగీర్ పాలడుగు భాస్కర్ అన్నారు. మంగళవారం రోజున ప్రజా చైత్ర యాత్ర సందర్భంగా మండలంలో, పులిగిల్ల, తుర్కపల్లి, పొద్దుటూరు, శంఖశాల గ్రామంలో జరిగిన బహిరంగ సభలో ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అధికారంలో వచ్చాక ధరలు పెరుగుదలతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు అన్నారు. త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజల కోసం పనిచేసే నాయకులను ఎన్నుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, ప్రజానాట్యమండలి రాష్ట్ర ఉపాధ్యక్షులు గోవర్ధన్, జిల్లా కమిటీ సభ్యులు మధ్యల రాజయ్య, సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, వెంకటేష్, లక్ష్మారెడ్డి, సత్తిరెడ్డి ,ఇతరులు పాల్గొన్నారు.




# తిమ్మారెడ్డి గూడెంలో రేషన్ డీలర్ ను నియమించాలి.

- **సిపిఎం చండూరు మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ.**
- **రేషన్ డీలర్ లేక ప్రజలు అవస్థలు.**



**చండూరు మార్చి 18(ప్రజాక్షేత్రం):** తిమ్మారెడ్డి గూడెంలో రేషన్ డీలర్ ను నియమించాలని సిపిఎం చండూరు మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ అన్నారు. మంగళవారం చండూరు మండల పరిధిలోని తిమ్మారెడ్డి గూడెంలో ప్రజా సమస్యలపై ప్రజా పోరుబాట కార్యక్రమంలో భాగంగా ప్రజా సమస్యలపై సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నర్సింహుల గూడెం ప్రధాన బీటీ రోడ్డునుండి తిమ్మారెడ్డి గూడెం వరకు జరిగేరోడ్డుపనులు కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణంగా నత్త నడకగా సాగుతున్నాయని, ఈ రోడ్డు పనులు త్వరగా పూర్తిచేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ గ్రామం నుండి రేషన్ బియ్యం కోసం ప్రజలురెండు కిలోమీటర్ల దూరం నుండి తుమ్మలపల్లి గ్రామానికి వెళ్లి బియ్యం తెచ్చుకుంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ప్రజలకు అనేక హామీలు ఇచ్చి విస్మరించిందని ఆయన అన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ మహిళలకు రూ. 2500 ఇవ్వాలని, భూమి లేని పేదలకుఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని, స్థలం లేని వారికి ప్రభుత్వమే స్థలం కేటాయించి ఇల్లు నిర్మించి ఇవ్వాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా భూమిలేని పేదలకు ఆత్మీయ భరోసా వర్తింపజేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 24, 25, 26 తేదీలలో తహసిల్దార్ కార్యాలయల వద్ద నిర్వహించనున్న రిలే నిరాహార దీక్షలను జయప్రదం చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు చిట్టి మల్ల లింగయ్య, ఈరటి వెంకటయ్య, గ్రామ ప్రజలు ముత్తయ్య, యాదయ్య, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# గొర్రె మందలపై వీధి కుక్కల దాడి



**వలిగొండ మార్చి 18(ప్రజాక్షేత్రం):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని టేకుల సోమవారం గ్రామంలో పాక రామచందర్ అనే గొర్రెల కాపరి మందపై వీధి కుక్కలు దాడి చేయడంతో, సుమారు 15 పైగా గొర్రెలు మృతి చెందాయి, జీవనాధారమైన గొర్రెలు మృతి చెందడంతో బాధితుడు లబోదిబో మంటున్నడు నష్టపోయిన గొర్రెల కాపరిని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కుటుంబీకులు కోరారు.

# భగ్గుమంటున్న భానుడు

- మొదలైన కరెంటు కోతలు తప్పని తిప్పలు.
- దశాబ్ద కాలంగా లేని కోతలు మళ్లీ మొదలు.
- పెరుగుతున్న ఉష్ణోగ్రతలు,తగ్గిన విద్యుత్ సరఫరా




**పెద్దపల్లి,మార్చి18(ప్రజాక్షేత్రం):**వేసవికి ముందే కరెంటుకు డిమాండ్ పెరిగిపోతోంది.గత పది సంవత్సరాలుగా ఎప్పుడు లేని కరెంటు కోతలు మళ్లీ మొదలయ్యాయి.స్థానిక సంస్థల ఎన్నికల్లో విద్యుత్ కోతలు ప్రభావం చూపే అవకాశం ఉందంటున్నారు విశ్లేషకులు.పెద్ద పల్లి జిల్లాలోని పలు మండలాల్లో దాదాపు ప్రతిరోజూ మెయింటెనెన్స్ పేరిట ఒక్కో ఏరియాలో మూడు నుంచి నాలుగు గంటల పాటు కరెంటు కోతలు విధిస్తున్నారు.ఈ మేరకు విద్యుత్ అధికారులు కూడా ప్రకటన లు చేస్తున్నారు.చెట్ల నరికివేత,ట్రాన్స్‌ఫార్మర్ల మరమ్మతులు అంటూ కరెంటు కోతలు అమలు చేస్తున్నారు.ఫిబ్రవరిలో నుండే ఉష్ణోగ్రతలు గణ నీయంగా పెరగడం,యాసంగి పంటల సాగు పుంజుకోవడంతో విద్యుత్ డిమాండ్ మరింత ఎక్కువవుతోంది.కరెంట్ డిమాండ్ ఎంత పెరిగినా సరఫరా చేసేందుకు విద్యుత్ సంస్థలు సిద్ధంగా ఉండాలని ప్రభుత్వం ఇప్పటికే ఆదేశించింది.ప్రస్తుతం రాష్ట్రంలో రోజువారీగా 270 మిలియన్ యూనిట్లకు పైగా విద్యుత్ వినియోగం జరుగుతోంది.రోజు రోజుకూ కరెంటు వాడకం పెరిగిపోతోంది.ఇందులో 90మిలియన్ యూనిట్లకు పైగా తెలంగాణ జెన్‌కో ఉత్పత్తి చేస్తుండగా,సింగరేణి 26 మిలియన్ యూనిట్లు,సెంట్రల్ జనరేటింగ్ స్టేషన్ల నుంచి 129 మిలియన్ యూనిట్లు,నేషనల్ పవర్ ఎక్స్చేంజీ నుంచి 42 మిలియన్ యూనిట్లు,ఇలా రోజు వారిగా 287మిలియన్ యూనిట్ల దాకా సేకరిస్తున్నారు.ఈ కరెంటుతో నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేస్తున్నారు.అయినా విధ్యుత్ సరిపోకపోవడంతో పట్టణ పల్లె వాసులు ఇబ్బంది పడుతున్నారు.ఇప్పటికైనా సరిపడా కరెంటు ఇచ్చి ఇబ్బందులు లేకుండా చూడాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు.

## మంద కృష్ణ మాదిగ పోరాట ఫలితమే ఎస్సీ వర్గీకరణ.

- ఎమ్మార్పిఎస్ ఆధ్వర్యంలో 6వ రోజు రిలే నిరాహార దీక్షలు
- నల్లగొండ జిల్లా కో-ఆర్డినేటర్ బోడ సునీల్ మాదిగ.

**నల్గొండ శాలిగౌరారం మార్చి 18(ప్రజాక్షేత్రం):**తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ ప్రకారం భర్తీ చేస్తున్న ప్రభుత్వ ఉద్యోగాలన్ని ఎస్సీ వర్గీకరణ ప్రకారమే నియామకాలు చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బోడ సునీల్ మాదిగ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ " ఎస్సీ వర్గీకరణ లేకుండా ఉద్యోగాలు భర్తీ జరిగితే మాదిగలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని అన్నారు. ఎస్సీ రిజర్వుడు కేటగిరిలోని ఉద్యోగాలన్ని ఏక పక్షంగా మాలలకే చెందే అవకాశం ఉందని అన్నారు. ముప్పై ఏళ్ల పోరాటంలో ఉన్న న్యాయాన్ని సుప్రీంకోర్టు గుర్తించి తీర్పు చెప్పిన నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం మాదిగలకు తగిన న్యాయం చేసే విధంగా ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని అమలులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. విద్యా ఉద్యోగ రంగాల్లో న్యాయం చేయడం రేవంత్ రెడ్డి నైతిక బాధ్యత అని అన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి నాయకత్వం ముప్పై ఏళ్లుగా శాంతియుతంగా నడుస్తున్న పోరాటం ఒక్క ఎమ్మార్పీఎస్ మాత్రమే అని ప్రస్తుతం ఈ పోరాటం విజయానికి చేరువైందని అన్నారు. ఈ దీక్షకు మద్దతుగా బిజెపి జిల్లా నాయకులు జమ్ము రమేష్ మండల అధ్యక్షులు వినోద్ మార్కెట్ కమిటీ డైక్టటర్ పడాల రమేష్ ఎస్. సెల్ మండల అధ్యక్షులు బోడ అరుణ్ మద్ధతు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జీ కారుపాటి అంబేద్కర్ మాదిగ మండల నాయకులు బట్ట శ్రీను, బట్ట చిన్న సైదులు, బాకీ వెంకటయ్య, మాగి నాగయ్య, బట్ట తిరుమలేష్, వేముల శ్రీకాంత్, రాచకొండ గణేష్, తోటకూరి సతీష్, బట్ట లక్ష్మణ్, బట్ట బిక్షం, ఎలంకి సైదులు, తదితరులు పాల్గొన్నారు.




## సాధన సంస్థ ఆధ్వర్యంలో మెప్మా సిబ్బందికి అవగాహన కార్యక్రమం

**భీంగల్,మార్చి18(ప్రజాక్షేత్రం):**సాధన సంస్థ ఆధ్వర్యంలో భీంగల్ మండలంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల సందర్భంగా మెప్మా సిబ్బందికి అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎం.పి.డి.ఓ గంగుల సంతోష్ కుమార్ హాజరై మాట్లాడుతూ లింగ వివక్ష చూపవద్దని అలాగే మహిళలు దేనిలో తక్కువ కాదని,మహిళలు అనుకుంటే ఏదైనా సాధిస్తారని మహిళల గొప్పతనాన్ని వివరించారు.ఈ సందర్భంగా సి.డి.పి.ఓ స్వర్ణలత మాట్లాడుతూ మహిళల గురించి మాట్లాడుతూ తన జీవితంలో ఎదుర్కొన్న సవాళ్ళ గురించి వివరించి ప్రతీ మహిళా తమ కుటుంబాలకు ఆదర్శమని,మహిళలు సమాజంలో అన్ని రంగాలలో స్థిరపడాలని కోరారు.ప్రతీ పిల్లవాడు సమాజంలో ఎలా మసులుకోవాలో నేర్పించడం తల్లుల బాధ్యత అని తెలుపుతూ బాల్య వివాహలను చేయడం వల్ల కలిగే నష్టాలను వివరించారు. బాల్య వివాహలపై,బాల కార్మికులపై,బాలలపైన జరుగుతున్న హింసలపైన, బాలల హక్కుల పైన సాధన సంస్థ కమ్యూనిటీ సోషల్ మొబిలైజర్ నిరీక్షణ తెలియజేశారు.ఏమైనా బాలల సమస్యలు ఉంటే చైల్డ్ హెల్ప్ లైన్ టోల్ ఫ్రీ నెం.1098 డయల్ చేసి సహాయం పొందవచ్చని సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ గోపు గంగాధర్, ఎం.పి.డి.ఓ గంగుల సంతోష్ కుమార్,సీడీపీఓ స్వర్ణలత,మండల సూపెర్వైసర్ శారద, సాధన సంస్థ సి.యస్.ఎం నిరీక్షణ,మెప్మా ఆర్.పి లు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.




## అర్హులైన యువతకు మాత్రమే రాజీవ్ యువ వికాసం పథకాన్ని వర్తింపచేయాలి

**మల్లం మహేష్ డివైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి.**

**గట్టుప్పల్ మార్చి 18(ప్రజాక్షేత్రం):**రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే విధంగా తీసుకొచ్చిన రాజీవ్ యువ వికాసం పథకాన్ని అర్హులైన నిరుద్యోగ యువతకు మాత్రమే వర్తింప చేసే విధంగా చర్యలు చేపట్టాలని డివైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లం మహేష్ డిమాండ్ చేశారు. గట్టుప్పల్ మండల కేంద్రంలో డివైఎఫ్ఐ మొదటి మహాసభ పసుపుల ఏడుకొండలు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ గత ప్రభుత్వము లాగా తమ పార్టీ చెందినటువంటి వ్యక్తులకే పథకాలు వర్తించే విధంగా గత బిఆర్ఎస్ ప్రభుత్వం వ్యవహరించిందని ఇప్పుడు అలాంటి అవకాశం లేకుండా ప్రతి ఒక్కరికి అర్హులైన నిరుద్యోగ యువతకు ఈ పథకాన్ని గుర్తించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో గత కొద్ది సంవత్సరాల క్రితం నుంచి ఉద్యోగాలు లేక, ఉపాధి అవకాశాలు లేక యువత రోడ్డున పడిన విషయం అందరికీ తెలిసినదే, కాబట్టి అలాంటి యువతను గుర్తించాలని కోరారు. ఈ పథకంలో ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు అధికారులు లోనవ్వకుండా ఎలాంటి స్వార్ధాలు లేకుండా ఈ పథకం వర్తించే విధంగా చర్యలు తీసుకోవాలని. ఈ పథకం వల్ల కనీసం కొంతమంది యువతకైన మేలుగా ఉంటుందని కోరారు. యువత పెద్ద చదువులు చదువుకొని ఉపాధి అవకాశాలు లేకపోవడంతోటి అసాంఘిక కార్యక్రమాల వైపు యువత మల్లె అవకాశాలు ఉన్నాయని, కొన్నిచోట్ల యువత డ్రగ్స్, గంజాయి బారిన పడినటువంటి విషయాలను కూడా ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇప్పటికైనా ఈ ప్రభుత్వము యువతను ఉత్తేజపరిచేటటువంటి పథకాలను తీసుకువచ్చి యువతకు ఆదర్శంగా, అండగా ఈ ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈనెల 19 నుంచి 23 వరకు భగత్ సింగ్ స్మారక యువజన, విద్యార్థి ఉత్సవాలను నిర్వహిస్తున్నామని. ఈ యొక్క స్మారక ఉత్సవాలను కులమతాలకు అతీతంగా ప్రజలు, ప్రజాతంత్ర వాదులు, యువకులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా సహాయక కార్యదర్శి కట్ట లింగస్వామి, చేనేత కార్మిక సంఘం జిల్లా నాయకులు కర్నాటి మల్లేశం, వృత్తిదారుల సంఘం నియోజకవర్గ అధ్యక్షులు కర్నాటి వెంకటేశం, వ్యకాస మండల కార్యదర్శి కర్నాటి సుధాకర్, మండల నాయకులు టేకుమట్ల కృష్ణ, మలిగ శివ, వావిళ్ళ నరసింహ, పరసగోని నితిన్, రావుల వెంకన్న, పసుపుల విష్ణు, బండ నరేందర్ పాల్గొన్నారు.




## మద్య గేటు ప్రాంతం లో ఆర్ యుబి నీ నిర్మించాలి

**ఖమ్మం,మార్చి 18 (ప్రజాక్షేత్రం):**ఖమ్మం నగరం లోని మద్య గేట్ ప్రాంతం లో ఆర్ యు బి నీ వెంటనే నిర్మించాలని త్రీ టౌన్ పరిరక్షణ కమిటీ కన్వీనర్ గుండాల కృష్ణ,కమిటీ అధ్యక్షులు సన్నే ఉదయ్ ప్రతాప్ డిమాండ్ చేశారు.మద్య గేటు ప్రాంతంలో ఆర్ యు బి నీ నిర్మించాలని డిమాండ్ చేస్తూ మంగళ వారం త్రీ టౌన్ పరిరక్షణ కమిటీ, ఛాంబర్ ఆఫ్ కామర్స్ ల ఆధ్వర్యం లో అఖిల పక్ష పార్టీల ప్రతినిధులు బడ్జెట్ హోటల్ నుండి గేటు వరకు ర్యాలీ నిర్వహించి గేటు ప్రాంతాన్ని పరిశీలించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రాంతం లో గేటు వేసి ఉంచడం వల్ల వన్ టౌన్ ప్రాంతానికీ, త్రీ టౌన్ ప్రాంతానికి సంబందాలు తెగిపోయాయని తెలిపారు.ఫలితంగా ప్రజలు తీవ్ర ఇబ్బందుల కు గురవుతున్నారని, వ్యాపారాలు కుదేలైపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు.సమస్య వల్ల వ్యాపార కూడలి గా వున్న వన్ టౌన్, త్రీ టౌన్ ప్రాంతాలతో పాటు పనుల నిమిత్తం అటుగా వెళ్ళే ప్రజలు కూడా తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు.ప్రభుత్వ అధికారులు ఈవిషయమై తగు చర్యలు తీసుకొని ఆర్ యు బి నీ వెంటనే నిర్మించాలని కోరారు.అనంతరం హైదారాబాద్ నుండి ఈ సమస్య ను తెలుసుకొనేందుకు వచ్చిన రామారావు కు వినతి పత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు చిన్ని కృష్ణారావు,సిపిఎం బాధ్యులు యర్రా శ్రీకాంత్,యర్రా శ్రీను, సిపిఐ బాధ్యులు నూనె శశిదర్ లతో పాటు వ్యాపార వర్గాల బాధ్యులు పాల్గొన్నారు.




## బిల్లుల ఆమోదంపై హర్షం వ్యక్తం చేసిన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు..

**ఎస్సీవర్గీకరణ,బీసీ రిజర్వేషన్ బిల్లును శాసనసభ లో ఆమోదింపజేసిన వారందరికీ ధన్యవాదాలు.**



**ఖమ్మం,మార్చి 18 (ప్రజాక్షేత్రం):** నాలుగు దశాబ్దాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం పోరాటం జరుగుతున్న నేపథ్యంలో ఈరోజు శాసనసభ లో ఎస్సీ వర్గీకరణ బిల్లు తో పాటు,బీసీ రిజర్వేషన్ ను ఆమోదింపజేయడం పట్ల రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు హర్షం వ్యక్తం చేశారు.ఇది చరిత్రలోనే నిలిచిపోయే ఘట్టం అని ఆయన పేర్కొన్నారు. రాహుల్ గాంధీ సూచనల మేరకు బిల్లును శాసనసభ లో ప్రవేశ పెట్టడం జరిగిందని ఆయన చెప్పారు. బిల్లును ఆమోదించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి,ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కి కమిటీ చైర్మన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి కి,మంత్రి వర్గం అందరికీ ఆయన ధన్యవాదాలు తెలిపారు..

## ఎన్‌సీసీ లో భారీగా ఎంపికైన డఫోడిల్స్ సి.బి.ఎస్. ఈ పాఠశాల విద్యార్థులు.

- విద్యార్థులను బాధ్యత గల పౌరులుగా తీర్చిదిద్దడమే ఎన్‌సీసీ లక్ష్యం.
- టీజీ బెటాలియన్ కమాండెంట్ కల్నల్ రామదురై




**నర్సంపేట మార్చి 18(ప్రజాక్షేత్రం):**విద్యార్థులకు విద్యతో పాటు, క్రమశిక్షణ, ఎన్ సి సి లాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం అంటూ పాఠశాల కరస్పాండెంట్ చింతల నరేందర్ ను అభినందించిన ఎన్ సి సి అధికారులు విద్యార్థులను బాధ్యత గల పౌరులుగా తీర్చిదిద్దడమే ఎన్‌సీసీ లక్ష్యం అని ఎన్.సి.సి టీజీ బెటాలియన్ కమాండెంట్ కల్నల్ రామదురై అన్నారు. మంగళవారం నర్సంపేట పట్టణంలో డఫోడిల్స్ సి.బి.ఎస్. ఈ పాఠశాల కరస్పాండెంట్ చింతల నరేందర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఎన్ సి సి ఎంపిక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా బెటాలియన్ కమాండెంట్ అధికారి కల్నల్ రామదురై ను పుష్ప గుచ్చంలతో ఘనంగా స్వాగతం పలికి విద్యార్థుల నియామక దేహ దారుఢ్య పరీక్షలు పరిశీలించి ఈ పరీక్షలో 17 బాలురు, 8బాలికలు మొత్తం 25 మంది విద్యార్థులను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా కమాండెంట్ కల్నల్ రామదురై మాట్లాడుతూ..ఎన్ సి సి విద్యార్థులకు బంగారు భవిష్యత్తు ఉంటుందని క్రమశిక్షణ, జాతీయ సమైక్యత, నాయకత్వ లక్షణాలు పెంపొందించి ఉత్తమ లక్షణాలు గలయువతను తయారు చేసేందుకు ఎన్ సి సి లో ఉపయోగపడుతుందని అన్నారు. ఇటువంటి అవకాశాన్ని సద్వినియోగ పరచుకుంటే విద్యార్థుల భావి జీవితం బంగారు బాటఅవుతుందని అన్నారు. ఎన్ సి సి క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం ఇంకా ఎన్నో విషయాలు అలవాడుతాయని అన్నారు. దీని ద్వారా భవిష్యత్తులో ఏదైనా సాధిస్తాననే నమ్మకం పెరుగుతుందని అన్నారు. దేశం కోసం పని చేయాలన్న ఆలోచన కలుగుతుందని ఈ సర్టిఫికెట్తో భవిష్యత్లో ఉన్నత చదువులకోసం కాలేజిలో ప్రవేశాలకు తగు రిజర్వేషన్ ఉంటుందని, ఎన్ సి సి గూర్చి విధి విధానాలు గురించి సలహాలు సూచనలు చేస్తూ విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులకు విద్యతో పాటు, క్రమశిక్షణ,ఎన్ సి సి లాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం అంటూ పాఠశాల కరస్పాండెంట్ చింతల నరేందర్ ను,ఎన్‌సీసీ క్యాడెట్లుగా ఎంపికైన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో బి హెచ్ ఎం సందీప్ బెటగిర్కర్,హవెల్దార్ మాక్బుల్ బాషా, ఎన్ సి సి కేర్ టెకర్ వెంకటరత్నం, పాఠశాల ప్రధానోపాధ్యాయులు అజిముద్దీన్, ప్రధానోపాధ్యాయులు రీటా, హెచ్. ఆర్. డి విజయ లక్ష్మి, శశికల, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్ బిల్లును ఆమోదించి చట్టబద్ధత కల్పించిన కాంగ్రెస్ ప్రభుత్వం

**పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించిన డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్**

**ఖమ్మం,మార్చి 18 (ప్రజాక్షేత్రం):**మన దేశానికి స్వాతంత్రం వచ్చి 77 సంవత్సరాలు దాటినప్పటికీ ఏ ప్రభుత్వము బీసీల గురించి పట్టించుకోలేదని,దేశ చరిత్రలో ఎక్కడ ఎప్పుడు లేని విధంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేసి చట్టబద్ధత కల్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, క్యాబినెట్ మంత్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నామని డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ హర్షం ప్రకటించారు. కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో సోమవారం నాడు అసెంబ్లీలో జరిగిన బీసీ రిజర్వేషన్ బిల్లు ఆమోదింపజేసిన రేవంత్ రెడ్డి చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు, బీసీ సంఘాల నాయకుల సమక్షంలో పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ దాదాపు మూడు నెలల క్రిందట రాష్ట్ర వ్యాప్తంగా కుల గణన కార్యక్రమం చేపట్టి, మేనిఫెస్టిలో ప్రకటించినట్లుగా 56.36% ఉన్న బీసీలకు విద్య ఉద్యోగాలలో, స్థానిక సంస్థల ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్ ప్రకటించి పూర్తిస్థాయిలో అమోధించి, ప్రతిపక్ష పార్టీలను అన్నింటినీ ఏకతాటిపైకి తెచ్చి సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్న రేవంత్ రెడ్డికి బీసీలు రుణపడి ఉంటారని, ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టి బడుగు బలహీన వర్గాల ను అభివృద్ధి పరచే ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కిందని అన్నారు. ఇదేవిధంగా పార్లమెంటులో ప్రతిపక్షాలు చిత్తశుద్ధితో బీసీ బిల్లును ఆమోదించేటట్లుగా కృషి చేయాలని పలికారు.ఈ కార్యక్రమంలో మేకపోతుల మహేష్ శీలం పుల్లయ్య, బత్తుల వీరబాబు, రాయల నాగ శంకర్ తురకబిక్షం, చల్ల వీరన్న, బండి ఉపేందర్ బండి వీరన్న, బొమ్మ గాని వెంకన్న మామిళ్ల నరసయ్య మేకల మహేష్ బాబు, మంజుల రామకృష్ణ దేరంగుల తిరపయ్య చింతల వెంకయ్య, మరియు తదితర బీసీ సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## చిమిర్యాల గ్రామంలో మంచినీటి బోరు వేయించిన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

**ధన్యవాదాలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు చిమిర్యాయాల మాజీ సర్పంచ్ దోనూరు జైపాల్ రెడ్డి**

**నారాయణపురం,మార్చి 18(ప్రజాక్షేత్రం):**సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రం చిమిర్యాల గ్రామంలో తీవ్ర మంచినీటి సమస్య ఏర్పడింది. విషయం తెలుసుకున్న మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వెంటనే స్పందించి చిమిర్యాల మాజీ గ్రామ సర్పంచ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు దోనూరు జైపాల్ రెడ్డి పర్యవేక్షణలో మంచినీటి బోరును వేయించారు.ఈ నేపథ్యంలో గ్రామ ప్రజల మంచినీటి సమస్యను తీర్చినందుకు చిమిర్యాయాల గ్రామ ప్రజలు,ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.




## 'యువ వికాసం'కు దరఖాస్తు చేసుకోండి.

**రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీజ్యోతి భీమ్ భరత్**



**శంకర్ పల్లి మార్చి 18(ప్రజాక్షేత్రం):**నిరుద్యోగ యువత యువ వికాసం పథకానికి దరఖాస్తు చేసుకోవాలని రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పామెన శ్రీజ్యోతిభీం భరత్ అన్నారు. ఈ మేరకు మంగళవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రజా ప్రభుత్వం సోమవారం నుంచి రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తుల ప్రక్రియను ప్రారంభించిందని తెలిపారు. ఈ దరఖాస్తులను ఏప్రిల్ 5 వరకు స్వీకరించను న్నట్టు వెల్లడించారు. జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ యువత స్వయం ఉపాధి కోసం రూ. 1 లక్ష నుంచి రూ. 3 లక్షల వరకు రుణాలు అందిస్తుందని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు.

# బడ్జెట్లో రజక వృత్తిదారులకు రూ.1000 కోట్లు కేటాయించాలి

- రజకులకు ఇచ్చిన హామీలన్నిటిని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలి
- తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం జిల్లా అధ్యక్ష ,కార్యదర్శులు బాతరాజు దశరథ, వడ్డెబోయిన వెంకటేష్ లు డిమాండ్

**చౌటుప్పల్,మార్చి 18(ప్రజా క్షేత్రం):**

చౌటుప్పల్ మండలం జై కేసారం,యస్ లింగోటం, చిన్నకొండూర్ గ్రామాల్లో సభ్యత్వ కార్యక్రమం నిర్వహించడం జరిగింది .ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా అధ్యక్షులు,ప్రధాన కార్యదర్శి బాతరాజు దశరథ, వడ్డెబోయిన వెంకటేష్ లు మాట్లాడుతూ బడ్జెట్లో రజక వృత్తిదారులకు 1000 కోట్లు కేటాయించాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గతంలో రాష్ట్ర ప్రభుత్వం రజక సంక్షేమం కోసం రూ.25000 కోట్ల బడ్జెట్ కేటాయిస్తామని హామీ ఇచ్చిందని ,దాంట్లో కేవలం 183 కోట్లు మాత్రమే ఇవ్వడం జరిగిందని అందులో అత్యధికంగా విద్యుత్ బకాయిలు మాత్రమే చెల్లించారని అన్నారు.సంక్షేమ రంగాలకు, మోడ్రన్ ధోబి గాట్లు ఏర్పాట్లకు ,సంక్షేమ వ్యక్తిగత రుణాల కోసం వీటన్ని అవసరాల కోసం రూ 1000 కోట్లు అవసరాల కోసం బడ్జెట్లో 1000 కోట్ల రూపాయల కేటాయించాలని వారు డిమాండ్ చేశారు.అదేవిధంగా రజక ఫెడరేషన్కు పాలకవర్గాన్ని నియమించాలని అన్నారు. ఎన్నికల ముందు రాష్ట్ర ప్రభుత్వం కామారెడ్డి బిసి డిక్లరేషన్ లో రజకులకు ప్రభుత్వం అనేక హామీలు ఇచ్చిందని ఆ హామీలను అన్నిటినీ అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.జీవో నెంబర్ 102 ప్రకారం ప్రభుత్వ ఆస్పత్రులు, కాలేజీలు,పోలీస్ బెటాలియన్లు, వివిధ దేవస్థానాల్లోని వృత్తిని కాంట్రాక్టర్లకు కాకుండా రజక సొసైటీలకే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అత్యంత వెనుకబాటులో ఉన్న సేవావృత్తులైన ఇల్లు లేనటువంటి రజకులకు మొదటి ప్రాధాన్యతగా బీసీ ఏ కోటలో ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. జీవో నెంబర్ 2 ప్రకారం అమలవుతున్న ఉచిత విద్యుత్ పథకానికి సంబంధించినటువంటి విద్యుత్ బకాయిలను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ సంస్థకు చెల్లించి ఉచిత విద్యుత్ పథకాన్ని సక్రమంగా అమలు చేయాలని కోరారు .ప్రభుత్వం సకాలంలో ఉచిత విద్యుత్ బకాయిలను చెల్లించకపోవడంతో ఇస్త్రీ చేసుకున్న వృత్తిదారులపై అదనపు ఆర్థిక భారం పడుతుందని, ఒక్కో వృత్తిదారుడు ఏసిడి బిల్లు ఉచిత విద్యుత్ పథకం ప్రారంభమైన తర్వాత కొద్ది రోజుల నుండి రూ.2000 నుండి రూ.4000 వరకు అంతకు ఎక్కువగా కూడా అదనంగా చెల్లిస్తున్నారని, ప్రభుత్వం విద్యుత్ బకాయిలను వెంటనే చెల్లించకపోవడంతో విద్యుత్ అధికారులు ఇచ్చే బిల్లుల్లో 30 నుండి 60 వేల వరకు బిల్లులు ప్రింట్ ఇవ్వడంతో వృత్తిదారులు ఆందోళన చెందుతున్నారని, ప్రభుత్వం వెంటనే బకాయిలను చెల్లించాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరడం జరిగింది . ఇస్త్రీ షాపులకు ఉచిత కరెంటు మీటర్ సప్లైను ఏదో విధంగా కొనసాగించాలని డిమాండ్ చేశారు ఇందిరమ్మ పథకంలో బీసీ ఏ కోటలో అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలని,50 సంవత్సరాలు పైబడిన వృత్తిదారులందరికీ పెన్షన్ ఇవ్వాలని , ప్రమాద బీమా వర్తింపజేయాలని, రక్షణ చట్టం తేవాలని వృత్తి చేసుకుంటూ చనిపోయిన వృత్తిదారులందరికీ 10 లక్షలు ఎక్స్గ్రేషియా చెల్లించాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రజకులకు ఇచ్చినటువంటి హామీలన్నింటిని అమలు చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు రిజర్వేషన్లు 42 శాతం ఇవ్వడానిస్వాగతిస్తున్నామని ,దానికి చట్టబద్ధత కల్పిస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడాని రజక వృత్తిదారుల సంఘం స్వాగతిస్తుందన్నారు.ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు బాతరాజు యాదయ్య, జిల్లా ఉపాధ్యక్షులు అవనిగంటి స్వామి, జిల్లా కమిటీ సభ్యులు పెదగంటి లింగస్వామి, పెదకంటి రమేష్,కల్మాకుల సాలయ్య ,పెదకంటి కుమారు, పెదకంటి మహేష్,పెదకంటి బీమారాజు, ఎలుకరాజు సుధాకర్, ఎలకరాజ యాదగిరి ,బాతరాజు వెంకటేష్,పి. మస్తగిరి తదితరులు పాల్గొన్నారు.




## కెసిఆర్‌కి మల్లన్నసాగర్ ముంపు గ్రామాల యువకుల బహిరంగ లేఖ

- కెసిఆర్ అసెంబ్లీకి వెళ్లి పంపు గ్రామాల సమస్యల గురించి చర్చించాలి
- లేదంటే ఫామ్ హౌస్ ను ముట్టడించి వంట వార్పు నిర్వహిస్తాం

**గజ్వేల్ మార్చి 18(ప్రజా క్షేత్రం):**

మల్లన్న సాగర్ ముంపు గ్రామాల యువకులు మంగళవారం గజ్వేల్ ఎమ్మెల్యే, మాజీ ముఖ్య మంత్రి కేసీఆర్ కి బహిరంగ లేఖ రాసి రిజిస్టర్ పోస్టు ద్వారా పంపామని అన్నారు. మల్లన్న సాగర్ ప్రాజెక్ట్ లో ముంపుకు గురైన వేములఘాట్, ఏటిగడ్డ కిష్టాపూర్, పల్లెపహాడ్, లక్ష్మాపూర్, రాంపూర్, బ్రాహ్మణ బంజేరుపల్లి, ఎర్రవెల్లి, సింగారం గ్రామాలకు చెందిన నిర్వాసితుల సమస్యలను మీరే నెరవేర్చాలని అన్నారు. మీ ప్రభుత్వం వలన కలిగిన మా సమస్యలను మీరే నెరవేర్చాలని అన్నారు. గత సంవత్సరం 16.12.2024 రోజున మా గ్రామాల తరఫున మీకు లేఖను పోస్ట్ ద్వారా పంపించాము అని అన్నారు. కానీ ఇప్పటివరకు మీరు స్పందించలేదు. అసెంబ్లీలోనైనా ముంపు గ్రామాల గురించి మాట్లాడతారు అనుకుంటే అది కూడా చేయలేదు అని అన్నారు. హరీష్ రావ్ ముఖ్యమంత్రి కి 07.02.2025 నాడు లేఖ వ్రాశారని ఇటీవలే న్యూస్ వారి ద్వారా తెలిపారు. తను వ్రాసిన లేఖ గురించి హరీష్ రావ్ కూడ అసెంబ్లీలో ప్రస్తావన చేయలేదు. హరీష్ రావ్ కేవలం మల్లన్న సాగర్ లో దండుకున్న సొమ్మును కాపాడుకోవడానికి మరియు చేసిన తప్పులను కప్పిపుచ్చుకోవడానికి మాత్రమే లేఖ రాశారన్నారు. ముందు జాగ్రత్త పడి ఎలాంటి సంబంధం లేని మా గురించి లేఖ వ్రాశారు. సిద్దిపేట నియోజక వర్గంలో ఉన్న అంతగిరి, రంగనాయక సాగర్ నిర్వాసితుల సమస్యలపైన ఎందుకు లేఖ వ్రాయలేదు. ఎస్సీ లను అర్ధరాత్రి ఇండ్లను కూల్చి కొట్టి తీసుకొచ్చిన కొచ్చగుట్టపల్లి వాళ్ళ గురించి ఎందుకు లేఖ వ్రాయలేదు. మొత్తం కుటుంబాన్ని అర్ధరాత్రి వరకు పోలీస్ స్టేషన్ లో నిర్బంధించి భూములు లాక్కున్న చంద్దాపూర్ పరుషరామ్ గౌడ్ గురించి ఎందుకు లేఖ వ్రాయలేదు. నేటికి వాళ్ళకు న్యాయం జరగక బాధలో ఉన్నారు. వారి గురించి ఒక ఎమ్మెల్యే గా బాధ్యతలు నిర్వర్తించని హరీష్ రావ్ మాపైన కేవలం మల్లన్న సాగర్ లో వారు నిర్వహించిన బ్రోకర్ల వ్యవస్థ గురించి తెలిసిపోతదని రాశావని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం ఎంక్వైరీ చేయిస్తదేమోనని భయం వారిని పట్టుకుంది. కాబట్టి దయ్యాలు వేదాలు పలికినట్లు లేఖతో నాటకాలు ఆడుతున్నారు. మీరు చేసిన అప్పులు తీర్చలేక ఇబ్బంది పడుతున్న ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి కి మా సమస్యల గురించి తెలుసు. వారు మాకోసం 2 రోజులు దీక్షలు కూడ చేశారు. సీఎం మమ్మల్ని మరిచిపోలేదు. మా సమస్యల వివరాలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటున్న నిర్వాసితుల ప్రత్యక్ష దైవం దామోదర్, ఎప్పుడు మా కోసమే తపన పడుతున్నారు అని అన్నారు. అతి త్వరలోనే మా సమస్యలు తీరుతాయని మాకు నమ్మకం ఉంది. కానీ ఏ సమస్యలు ఉన్నాయో ఇంక ఎంత మందికి పరిహారాలు ఇవ్వాలో ఇంక ఎన్ని ప్లాట్లు ఇవ్వలేదో, ఇచ్చిన ప్లాట్లలో ఉన్న కేసుల సంగతి తెల్వకుండా ముఖ్యమంత్రి కి లేఖ వ్రాసే అర్హత హరీష్ రావ్ కి లేదని తెలిపారు. బహిరంగ ఈ లేఖ గురించి తెల్పుతున్నాము అని అన్నారు. బుధవారం మాధ్యహ్నం 1.30 పీఎం లోపు మా లేఖ పైన స్పందించకుంటే సరిగ్గా 2 పీఎం కు మీ ఎర్రవెల్లీ ఫామ్ హౌజ్ ను ముట్టడించి మీరు అసెంబ్లీలో మా గురించి మాట్లాడేదాక వంటావార్పు అక్కడే చేస్తామని పత్రికాముఖంగా తెలిపారు.



## బిసి రిజర్వేషన్ బిల్లు ఆమోదం చారిత్రాత్మకం

**గజ్వేల్ మార్చి 18(ప్రజా క్షేత్రం):**

అసెంబ్లీలో బీసీ బిల్లు ఆమోదింప చేయడం చారిత్రాత్మక నిర్ణయం కాగా, రాజీవ్ యువ వికాసం పథకం ప్రారంభోత్సవానికి కృతజ్ఞతగా సిద్ధిపేట జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం గజ్వేల్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాలభిషేకం చేశారు. ఈ సందర్భంగా గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ మాట్లాడుతూ రాష్ట్రంలో సామాజిక న్యాయం లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం సాహసోపేత నిర్ణయాలు తీసుకుంటూ పేదల జీవితాలలో వెలుగులు నింపుతున్నట్లు స్పష్టం చేశారు. ముఖ్యంగా బీసీ బిల్లు ఆమోదంతో విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాలలో ప్రాధాన్యత దక్కనున్నట్లు తెలిపారు. అంతేకాకుండా ఎస్సీ వర్గీకరణకు కట్టుబడి కాంగ్రెస్ ప్రభుత్వం యుద్ధ ప్రాతిపరికన చర్యలు చేపడుతుండగా, అట్టడుగున నిలిచిన దళిత సమాజం ఆర్థికంగా, విద్యాపరంగా, రాజకీయంగా ముందుండాలని సీఎం రేవంత్ రెడ్డి కాంక్షిస్తున్నట్లు చెప్పారు. అలాగే తెలుగు యూనివర్సిటీకి సురవరం ప్రతాపరెడ్డి పేరు తీర్మానించగా, చర్లపల్లి రైల్వే టెర్మినల్ కు ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం ప్రాణాలర్పించిన పొట్టి శ్రీరాములు పేరును ప్రతిపాదిస్తున్నట్లు స్పష్టం చేశారు. రాష్ట్రంలోని యువతను తీర్చిదిద్దే క్రమంలో రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా వివిధ రకాల ప్రోత్సాహకాలతో ఆర్థికంగా తీర్చిదిద్దుతున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధిని జీర్ణించుకోలేని కేటీఆర్, హరీష్‌రావులు ప్రజలను తప్పుదోవ పట్టిస్తుండగా, తమ ప్రభుత్వ హయాంలో లక్ష జీవోలు మాయమైన విషయాన్ని స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. ఆజీవోలలో వ్యక్తిగత ప్రయోజనాలు, లబ్ధి పొందే అవకాశాలతోనే వాటిని వెబ్‌సైట్లో లేకుండా చేసినట్లు వివరించారు.



## పబ్లిక్ టాయిలెట్ల నిర్వహణ గాలికి..

- పట్టించుకోని మున్సిపల్ అధికారులు
- గోసపడుతున్న పెద్దపల్లి ప్రజలు

**పెద్దపల్లిమార్చి 18(ప్రజాక్షేత్రం):** పెద్దపల్లి పట్టణంలోని బహిరంగ మూత్ర విసర్జన నిర్మూలన కోసం ఏర్పాటు చేసిన పబ్లిక్ టాయిలెట్ల నిర్వహణ అధ్వాన్నంగా ఉంది. లక్షలాది రూపాయలు వెచ్చించి నిర్మిస్తున్నారే తప్ప వాటిని పట్టించుకున్న పాపాన పోలేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. పెద్దపల్లి మున్సిపల్ ఆఫీస్ పక్కన ఉన్న టాయిలెట్స్ మూతపడడంతో ఇబ్బంది పడుతున్న ప్రజలు, పెద్దపల్లి జిల్లా కేంద్రానికి పలు మండల,గ్రామాల నుండి వ్యాపార నిమిత్తం, సొంత పనుల నిమిత్తం, జిల్లా కేంద్రానికి అధిక సంఖ్యలో ప్రజలు వస్తువుంటారు. టాయిలెట్స్ మూతపడడంతో ప్రత్యేకంగా మహిళలు ఇబ్బందులకు గురవుతున్నారు. టాయిలెట్స్ మూతపడడంతో మున్సిపల్ కార్యాలయం పక్కన బహిరంగ మూత్ర విసర్జన చేయటంతో దుర్వాసనతో ఇబ్బంది పడుతున్న ప్రజలు, టాయిలెట్స్ ఓపెన్ చేయించి, మూతపడకుండా చూడాలని అధికారులను ప్రజలు వేడుకుంటున్నారు.



## మంద కృష్ణ మాదిగ పోరాట ఫలితమే ఎస్సీ వర్గీకరణ ఆమోదం.

**ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ.**

**హైదరాబాద్ మార్చి 18(ప్రజాక్షేత్రం):**

మందకృష్ణ మాదిగ సుదీర్ఘ కాలం మడమ తిప్పకుండా రాజీలేని పోరాటం చేయడం వలన నేడు తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ఏకగ్రీవంగా ఆమోదం పొందిందని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ అన్నారు. ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ముందు ఎస్సీ వర్గీకరణ ఆమోదం పొందడాన్ని స్వాగతిస్తూ ఎమ్మార్పీఎస్ , ఎంఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేసి సంబరాలు నిర్వహించడం జరిగింది. అలాగే మాదిగ అమరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. బాణసంచా కాల్చి మిఠాయిలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న గోవిందు నరేష్ మాదిగ మాట్లాడుతూ "మంద కృష్ణ మాదిగ లేకుంటే ఎస్సీ వర్గీకరణ పోరాటం లేదని అన్నారు. తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ ఆమోదం పొందడం ద్వారా 70 ఏళ్ల మాదిగల కల నెరవేరిందని అన్నారు. డా.అంబేద్కర్ దళితులకు రిజర్వేషన్లు అందిస్తే మంద కృష్ణ మాదిగ ఆ రిజర్వేషన్లను దళితుల్లోని అన్ని కులాలకు అందిస్తున్నారని అన్నారు. న్యాయమైన లక్ష్యం కోసం పోరాటం బలంగా చేస్తే ఏనాటికైనా విజయం వరిస్తుందని ఎమ్మార్పీఎస్ ఉద్యమం రుజువు చేస్తుందని అన్నారు. మాదిగ అమరుల త్యాగాలు ఉద్యమం లక్ష్యం వైపు సాగేలా నడిపించాయని, అమరులకు జోహార్లు తెలిపారు. ఎస్సీ వర్గీకరణ కోసం సహకరించిన అన్ని పార్టీలకు, సంఘాలకు కృతజ్ఞతలు తెలిపారు. ఎస్సీ వర్గీకరణను వెంటనే అమలులోకి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ జాతీయ అధ్యక్షులు సిహెచ్ సోమశేఖర్ మాదిగ, తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి కొమ్ము శేఖర్ మాదిగ, జాతీయ కార్యదర్శి పల్లెర్ల సుధాకర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జాతీయ అధికార ప్రతినిధి బోర్ర బిక్షపతి మాదిగ, కవి రచయిత వేముల ఎల్లన్న, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రామారపు శ్రీనివాస్ మాదిగ, ఎంఎస్ఎఫ్ రాష్ట్ర సీనియర్ నాయకులు వీరపాకుల పరశురాం మాదిగ, రాష్ట్ర కార్యదర్శులు బైరపోగు శివ మాదిగ, దుప్పెల్లి అనీల్ మాదిగ, ఎంఎస్ఎఫ్ ఓయూ అధ్యక్షులు మంద రాజు మాదిగ, హైదరబాద్ జిల్లా అధ్యక్షులు జన్నపాల మహేష్ మాదిగ, సీనియర్ నాయకులు ఏడవెల్లి అజయ్ సామ్రాట్, కోల హరీష్ మాదిగ, దవు ఆదిత్య మాదిగ, ఈదుల రాజీవ్ ప్రదీప్ మాదిగ, అజయ్ మాదిగ, శ్రీకాంత్ మాదిగ, ఎంఎస్పి మరియు అనుబంధ సంఘాల విద్యార్థి సంఘాల నాయకులు జంగిలీ దర్శన్, సుమంత్, వలిగొండ నరసింహ, తీగల శివ, మధుసూదన్, వంశీ తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర బిజెపి కౌన్సిల్ సభ్యుడు బసగల్ల రాములు గౌడ్

**శంకర్ పల్లి మార్చి 18(ప్రజాక్షేత్రం):**రాష్ట్ర బిజెపి కౌన్సిల్ సభ్యుడిగా శంకర్‌పల్లి మండలం ఎల్వెర్తి గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు బసగల్ల రాములు గౌడ్ నియమితులయ్యారు. ఎల్వెర్తి గ్రామ ఎంపీటీసీ సభ్యుడుగా, శంకర్‌పల్లి మండల బిజెపి అధ్యక్షుడిగా రాజకీయ జీవితాన్ని ప్రారంభించిన ఆయన అంచలంచలుగా ఎదిగారు. రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడి పదవి పార్టీ అధిష్టానం రాములు గౌడ్ కు బాధ్యతలు అప్పగించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మంగళవారం మండల కేంద్రంలో చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం నూతనంగా ఎన్నికైన రాములు గౌడ్ ను శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాములు గౌడ్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడుగా నియమించినందుకు గాను కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు ప్రభాకర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షురాలు లీలావతి బయానంద్ యాదవ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు వాసుదేవ్ కన్నా, మున్సిపల్ అధ్యక్షులు దయాకర్ రెడ్డి, నాయకులు శ్రీకాంత్ రెడ్డి, హరి గౌడ్, ప్రతాపరెడ్డి పాల్గొన్నారు.



## ఉన్నతమైన జీవిత లక్ష్యాన్ని సాధించుటకు పదవ తరగతి ప్రధాన మలుపు వెంకటమ్మ

**మాడుగుల పల్లి మార్చి 18(ప్రజాక్షేత్రం ):**ప్రతీ స్టూడెంట్కు జీవితం లో ఉన్నత స్థాయి చేరుకోను మార్గానికి 10 వ తరగతి టర్నింగ్ పాయింట్ అని, ఉన్నత లక్ష్యాన్ని నిర్దేషించుకొని దాని సాధనకు నిరంతరం కృషి చేస్తూ పట్టుదల తో చదవాలని మాడుగుల పల్లి మండల విద్యాధికారిణి వెంకటమ్మ అన్నారు. స్థానిక మాడుగుల పల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు జరిగిన 10 వ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం లో ముఖ్య అతిధిగా పాల్గొని విద్యార్థులు ఉపాధ్యాయుల మార్గదర్శనం లో పునఃశ్చరణ కావిస్తూ, కష్టం గా కాకుండా ఇష్టం తో చదివి, తల్లిదండ్రులకు, గ్రామానికి, పాఠశాలకు మంచి పేరు తీసుకొని రావడానికి శ్రద్ధతో చదివి, పరీక్ష లో మంచి మార్కులు సాధించాలని కోరారు. ఈ ఆత్మీయ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు చింతరెడ్డి శ్రీలత , నాగేశ్వర్ రావు ఇస్మాయిల్, ఈసారపు వినోదా, అంబటి వెంకట్రాములు, శ్రీనివాస్, శోభారాణి, లక్ష్మి, జూనియర్ అసిస్టెంట్ భాగ్యవతి, సీఆర్పి యాదగిరి, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.




## రియల్ ఎస్టేట్ ముసుగులో మోసం

**ముగ్గురిపై కేసు నమోదు**

**ఖమ్మం మార్చి 18(ప్రజాక్షేత్రం):** రియల్ ఎస్టేట్ ముసుగులో అక్రమాలకు పాల్పడుతూ అమాయకుల నుండి లక్షల రూపాయల దోచుకుంటున్న రియల్ ఎస్టేట్ వ్యాపారులపై CCS పోలీసులు కేసు నమోదు చేసినట్లు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. ఖమ్మం ఆర్బన్ మండలం అగ్రహారం ప్రాంతంలోని సర్వే నెంబరు 42/E,42/EE లో తమకు సంబంధం లేని పలు ప్లాట్ల పై తప్పుడు డాక్యుమెంట్స్ సృష్టించి పలువురికి విక్రయించి మోసం చేసిన మానుకొండ శ్రీనివాస్ (ఖమ్మం రూరల్ మండలం నాయుడుపేట) తల్లాపల్లి రాజగిరి, (ఖమ్మం టౌన్) సిలివెరూ రవి (శ్రీనివాస్ నగర్, ఖమ్మం) ప్రాంతానికి చెందిన ఈ ముగ్గురు కలసి 5 లక్షల రూపాయల వరకు మోసం చేశారని, అదేవిధంగా మరో ఇద్దరు నుండి 25 లక్షల వరకు తీసుకొని మోసం చేశారని ఖమ్మం పార్శిబందం ప్రాంతానికి చెందిన వినుకొండ మరియన్న ఫిర్యాదు చేయడంతో సీసీయస్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసినట్లు విచారణ జరిపినట్లు తెలిపారు. ముఖ్యంగా భూములు, ప్లాట్లు కొనుగోలు చేసే ముందు సంబంధిత పత్రాలు సక్రమంగా వున్నది లేనిది క్షేత్రస్థాయిలోకి వెళ్లి పరిశీలించుకోవాలని సూచించారు. ఇటీవల రియల్ ఎస్టేట్ వ్యాపారులు/ భూమి యాజమానలు ప్లాట్ల అభివృద్ధి పేరుతో ఫైనాన్సర్ల నుండి డబ్బు తీసుకొని ఫైనాన్సర్లకు రిజిస్ట్రేషన్ చేస్తున్నారు. అదే ప్లాట్లను మరొకరికి GPA చేసి డబ్బులు తీసుకొని రిజిస్ట్రేషన్ చేయకుండా మోసం చేస్తున్నట్లు పలు ఫిర్యాదులు వస్తున్నాయని తెలిపారు.



# ఓటీటీలోకి 'రిటర్న్ ఆఫ్ ది డ్రాగన్'.. ఎప్పుడంటే!



'లవ్ టుడే'తో భాషతో సంబంధం లేకుండా అందరినీ ఆకట్టకున్నారు హీరో ప్రదీప్ రంగనాథన్. ఆయన ప్రధాన పాత్రలో తెరకెక్కిన చిత్రం 'రిటర్న్ ఆఫ్ ది డ్రాగన్'. అశ్వత్ మారిముత్తు దర్శకత్వంలో వచ్చిన ఈ మూవీలో అనుపమ పరమేశ్వరన్ కథానాయిక. ఇటీవల విడుదలైన ఈ చిత్రం పాజిటివ్ టాక్‌ను సొంతం చేసుకుంది. కొన్ని రోజులుగా ఈ సినిమా ఓటీటీ విడుదలపై కొన్ని వార్తలు సోషల్ మీడియాలో ప్రచారమయ్యాయి. తాజాగా దీనిపై నెట్‌ఫ్లిక్స్ అధికారిక ప్రకటన విడుదల చేసింది. మార్చి 21 నుంచి అందుబాటులోకి రానున్నట్లు తెలిపింది. తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో స్ట్రీమింగ్ కానున్నట్లు వెల్లడించింది.

కథేంటంటే: డి.రాఘవన్ (ప్రదీప్ రంగనాథన్) ఒకప్పుడు టాపరే. కానీ, ఇంజినీరింగ్‌లోకి అడుగుపెట్టాకే డ్రాగన్ రాఘవన్ అయిపోతాడు. బ్యాడ్‌బాయ్ తరహా వాలకం చూసి కీర్తి (అనుపమ పరమేశ్వరన్) ప్రేమలో పడుతుంది. దీంతో చదువు అటకెక్కుతుంది. అప్పటికీ కాలేజీ ప్రిన్సిపల్ ఓ అవకాశం ఇస్తాడు. కానీ, ఉపయోగించుకోడు. బీటెక్ తర్వాత ఎప్పట్లాగే ప్రేమ, స్నేహాలు అంటూ ఖాళీగా గడపాల్సి వస్తుంది. దాంతో గర్ల్ ఫ్రెండ్ కీర్తి కూడా వదిలేసి వెళ్లిపోతుంది. ఆ బాధలో ఓ నిర్ణయం తీసుకుంటాడు డ్రాగన్. ఎలాగైనా జీవితంలో సక్సెస్ అందుకోవాలని అడ్డదారుల్లో అడుగులు వేస్తాడు. నకిలీ సర్టిఫికెట్స్‌తో మంచి ఉద్యోగం సంపాదిస్తాడు. దాంతో కారు, ఇల్లు అన్నీ వస్తాయి. ఓ పెద్దింటి అమ్మాయి పల్లవి (కయాదు లోహర్)తో పెళ్ళికీ సిద్ధమైపోతాడు. కాలేజీ ప్రిన్సిపాల్ (మిస్కిన్)కి డ్రాగన్ నకిలీ సర్టిఫికెట్ల విషయం తెలిసి, ఆ బండారం బయటపడకుండా ఉండాలంటే ఓ పని చేయాలని చెబుతాడు. ఇంతకీ ప్రిన్సిపల్ ఏం చెప్పాడు? డ్రాగన్ అది చేశాడా?లేదా?పల్లవితో డ్రాగన్ పెళ్లి జరిగిందా? లేదా?అన్నది మిగిలిన కథ.

# 'అర్జున్‌రెడ్డి' లాంటి సినిమాలో మరోసారి నటిస్తారా..



సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో వచ్చిన 'అర్జున్ రెడ్డి' సినిమా మంచి స్పందనను సొంతం చేసుకున్న విషయం తెలిసిందే. ఇందులో ప్రీతి పాత్రలో నటి షాలినీ పాండే అందరినీ మెప్పించారు. అయితే ఆ సినిమాలోని నటీనటుల పాత్రలను కొందరు విమర్శించారు. హీరోయిన్ పాత్ర బలహీనంగా ఉందని కొందరు పోస్ట్‌లు పెట్టారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో షాలినీ మాట్లాడుతూ అలాంటి పాత్ర మరోసారి వస్తే అంగీకరిస్తారా అనే ప్రశ్నకు సమాధానమిచ్చారు.

'డబ్బా కార్టెల్' సిరీస్‌లో బలమైన మహిళగా కనిపించిన తర్వాత కూడా షాలినీ మరోసారి 'అర్జున్ రెడ్డి' లాంటి సినిమాను అంగీకరిస్తారా అనే ప్రశ్నకు స్పందిస్తూ.. "నేను కెరీర్ ప్రారంభించిన తొలినాళ్లలో నటించిన సినిమా అది. ఇప్పుడు దాని గురించి ఆలోచిస్తే అమాయకంగా అనిపిస్తోంది. నా పాత్ర మరింత బలంగా చేయొచ్చేమో అని అనుకుంటున్నా. మరోసారి అలాంటి పాత్ర వస్తే నో చెప్పను. దానిపై మరింత అవగాహన పెంచుకొని నటిస్తాను. అప్పటికంటే ఇప్పుడు నటిగా పరిణితి చెందాను కాబట్టి భిన్నంగా చేయడానికి ప్రయత్నిస్తాను. నిజాయతీగా చెప్పాలంటే దర్శకుడితో మాట్లాడి కొన్ని మార్పులు చేయించుకొని అంగీకరిస్తా" అని చెప్పారు.

# అనుష్క వదిలేస్తే.. ప్రియదర్శికి కలిసొచ్చింది..

ప్రియదర్శి మంచి జోష్ మీదున్నాడు. మొన్ననే వచ్చిన కోర్టు మూవీ సూపర్ హిట్ టాక్ తో ఇంకా థియేటర్లలో ఆడుతూనే ఉంది. ఆ మూవీ అలా ఉండగానే ఇంకో మూవీని థియేటర్లలోకి తెస్తున్నాడు ప్రియదర్శి. గతంతో పోలిస్తే ఇప్పుడు ప్రియదర్శి మీద అందరికీ నమ్మకం పెరిగింది. రొటీన్ రొట్టకొట్టుడు సినిమాలు చేయకుండా ప్రేక్షకుల మనసెరిగిన కథలు ఎంచుకుంటున్నాడు. బలగం, కోర్టు సినిమాలే ఇందుకు ఉదాహరణ. ఇప్పుడు సారంగపాణి జాతకం అనే సినిమాతో రాబోతున్నాడు. మోహనకృష్ణ ఇంద్రగంటి డైరెక్షన్ లో వస్తుండటంతో అంచనాలు బాగా పెరిగాయి.

ఈ రోజే మూవీ రిలీజ్ డేట్ ప్రకటించారు. ఏప్రిల్ 18న వస్తున్నట్టు తెలిపారు. అయితే ఈ రిలీజ్ డేట్ ను ముందుగా ఫిక్స్ చేసుకున్నది మాత్రం ఘాటీ సినిమా. అనుష్క మెయిన్ లీడ్ లో క్రిష్ డైరెక్షన్ లో వస్తున్న ఈ మూవీని ముందుగా ఏప్రిల్ 18కు రిలీజ్ చేస్తామని ప్రకటించారు. కానీ మూవీ పోస్టు ప్రొడక్షన్ పనులు ఇంకా చాలానే ఉన్నాయి. పైగా క్రిష్ కు అటు హరిహర వీరమల్లు సినిమా పనులు కొన్ని ఇచ్చారని టాక్. అందుకే ఈ మూవీ వెనకబడింది. చేసేది లేక వాయిదా వేయాలని ఫిక్స్ అయ్యారంట. రేపో, మాపో అధికారికంగా అనౌన్స్ చేయబోతున్నారు. ఘాటీ తప్పుకోవడంతో ప్రియదర్శి ఛాన్స్ వదులుకోకుండా లైన్ లోకి వచ్చాడు. కోర్టు మూవీ హిట్ తో ట్రెండింగ్ లో ఉన్నాడు కాబట్టి సారంగపాణికి ఆటోమేటిక్ గా ప్రమోషన్ అవుతోంది. పెద్దగా కష్టపడకుండానే ఆ మూవీ జనాల్లోకి వెళ్లిపోతోంది. అనుష్క వదిలేస్తే ప్రియదర్శికి ఇలా కలిసొచ్చిందన్నమాట.



# 'ఎమర్జెన్సీ'ని ప్రశంసించిన ప్రతిపక్ష నేత..

కంగనా రనౌత్ నటించిన తాజా చిత్రం 'ఎమర్జెన్సీ' ఓటీటీలో ఆదరణ సొంతం చేసుకుంటోంది. తాజాగా కంగనా ఓ ఆసక్తికర విషయాన్ని పంచుకున్నారు. ప్రతిపక్ష నేత ఒకరు 'ఎమర్జెన్సీ'ని ప్రశంసించారని వెల్లడించారు. చేతిరాతతో ఉన్న ఒక లెటర్‌ను పోస్ట్ చేశారు. ఆ లెటర్ ఇచ్చిన వారి వివరాలను మాత్రం కంగనా చెప్పలేదు.

''నిన్న 'ఎమర్జెన్సీ' చూశాను. మీరు చాలా బాగున్నారు.. లవ్'' అని రాసి ఉన్న లెటర్‌ను కంగనా పంచుకున్నారు. ఈ ప్రశంసాపత్రం తన వద్దకు వచ్చిందని ఆమె తెలిపారు. ఇది తన ముఖంపై చిరునవ్వు తెప్పించిందని ఇన్‌స్టా స్టోరీలో రాసుకొచ్చారు. దీనికి #emergency, #parliamentoday అనే హ్యాష్‌ట్యాగ్‌లను జోడించారు. దీంతో నెటిజన్‌లు ఈ లెటర్‌పై ఉన్న సంతకాన్ని డీకోడ్ చేసే పనిలో పడ్డారు.

ఇక ''ఎమర్జెన్సీ'కి ఓటీటీలో మంచి స్పందన వస్తోంది. జనవరి 17న థియేటర్లలో విడుదలై బాక్సాఫీస్ వద్ద మిశ్రమ స్పందనలకే పరిమితమైన ఈ సినిమా మార్చి 17 నుంచి నెట్‌ఫ్లిక్స్ వేదికగా స్ట్రీమింగ్ అవుతుందని తెలిపారు. కానీ, డిజిటల్ ప్రేక్షకులను సర్‌ప్రైజ్ చేస్తూ.. మార్చి 14 నుంచే అందుబాటులోకి వచ్చేసింది. రిలీజ్ అయిన రోజు నుంచి ఈ చిత్రం దేశవ్యాప్తంగా నెట్‌ఫ్లిక్స్‌లో టాప్ వన్‌లో కొనసాగుతోంది. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ రాజకీయ జీవితాన్ని ఆధారంగా చేసుకొని 'ఎమర్జెన్సీ' చిత్రాన్ని రూపొందించారు. అత్యవసర పరిస్థితి ప్రకటించిన సందర్భాన్ని ఆధారంగా చేసుకొని దీనిని సిద్ధం చేశారు. ఇందిరాగాంధీగా కంగనా నటించగా.. జయప్రకాశ్ నారాయణ్ పాత్రలో అనుపమ్ ఖేర్ కనిపించారు.

